వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 73 విశాఖపట్నం, 24 డిసెంబరు 2022 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## కడప జిల్లా పర్యటనలో సీఎంచే పలు శంకుస్థాపనలు



**వైఎస్ఆర్ జిల్లా:** నువ్వు మా బిడ్డ. రాష్ట్రం వైపు నువ్వు చూడు. మిగిలిన విషయాలు మేం చూసుకుంటాం అని దీవించి పంపితే.. ఇవాళ మీ బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో మంచి పనులు చేస్తూ.. దేవుడి ఆశీస్సులతో శుక్రవారం ఈ నియోజకవర్గంలోనూ మంచి చేసే అవకాశం ఇచ్చినందుకు పేరుపేరునా అందరికీ శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా.. అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

శుక్రవారం జిల్లా పర్యటనలో భాగంగా కమలాపురం నియోజకవర్గంలో రూ. 900 కోట్లతో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. దేవుడి ఆశీస్సులతో అందరికీ మంచి చేస్తున్నాం. ఇక్కడ నియోజకవర్గంలో ప్రారంభోత్సవాలు చేయడం సంతోషంగా ఉంది. కృష్ణా నది కడపకు వచ్చిందంటే కారణం మహానేత వైఎస్ఆర్. మహానేత వైఎస్ఆర్ కృషితోనే గండికోట ప్రాజెక్టును పూర్తైంది. జిల్లాలో ప్రాజెక్టుల కోసం తన తండ్రి, దివంగత మహానేత వైఎస్ఆర్ చేసిన కృషి కళ్లారా ఇప్పుడు చూస్తున్నామని సీఎం వైఎస్ జగన్ అన్నారు. అలాగే..

గత ప్రభుత్వం ఇక్కడ ప్రాజెక్టులను పట్టించుకోలేదని, చిత్రావతి, గండికోటలలో నీటి నిల్వల సాధ్యం మీ బిడ్డ వైఎస్ జగన్ సీఎం కావడం వల్లే సాధ్యమైందని ఉద్ఘాటించారాయన. రూ.6,914 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. 550 ఎకరాల్లో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్, కొప్పర్తిలో ఇండస్ట్రియల్ పార్క్ పూరైతే 2 లక్షల ఉద్యోగాలు వస్తాయని అన్నారు. అలాగే కృష్ణపట్నం పోర్ట్ నుంచి రైల్వే లైన్ కోసం రూ.68 కోట్లు వెచ్చిస్తున్నట్లు ప్రకటించారాయన. రూ.550 కోట్లతో బ్రహ్మం సాగర్ లైనింగ్ పనులు చేపట్టిన విషయాన్ని ప్రస్తావించారు. నియోజకవర్గంలో బైపాస్‌తో పాటు రోడ్ల పనులకు సంబంధించిన నిధుల కేటాయింపులను, ఇంకా పలు అభివృద్ధి పనులు వివరాలను.. తద్వారా కలిగే ప్రయోజనాలకు ఆయన స్వయంగా తెలిపారు. ఇవాళ రూ.905 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు.

కడప స్టీల్ ఫ్యాక్టరీకి శ్రీకారం చుడతాం సంక్రాంతి సందర్భంగా.. జనవరి చివరి వారంలో జిల్లాలో మరో మంచి కార్యక్రమం జరగబోతోందని సీఎం జగన్ ప్రకటించారు. కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన అడుగులు జనవరి నెలాఖరులో ముందుకు పడతాయని ప్రకటించారు. విభజన చట్టంలో పేర్కొన్న ప్రాజెక్టును గత పాలకులు పట్టించుకోలేదని, ఆ కలను సాకారం చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేసిందని ఆయన వివరించారు. జిందాల్ సౌజన్యంతో ఈ ప్రాజెక్టుకు భూమి పూజ శ్రీకారం చుడతామని తెలిపారు.

**గతాన్ని గుర్తు చేసుకోండి**

మహిళా పక్షపాత ప్రభుత్వం తమదని, నేరుగా బటన్ నొక్కి అక్కచెల్లెమ్మల అకౌంట్లలో డబ్బులు జమ చేస్తున్నామని గుర్తు చేశారు. లంచాలకు, వివక్షకు, అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ ఒక్క నియోజకవర్గంలో 66వేలకు పైగా కుటుంబాలకు నేరుగా సంక్షేమం అందిందని తెలియజేశారు. పరిపాలనలో మీ బిడ్డ తీసుకొచ్చిన మార్పును గుర్తించాలని, గతంలో పాలన ఎలా ఉండేదో ఒక్కసారి ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో రూ.1,000 మాత్రమే వచ్చింది. ఆ పెన్షన్ కోసం వెళ్తే ఏ పార్టీకి చెందిన (మిగతా 2లో)

## ఆధునీకరించిన పెందుర్తి సామాజిక ఆసుపత్రిని ప్రారంభించిన ఆరోగ్యమంత్రి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతి ఒక్కరికి నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆశయమని రాష్ట్ర వైద్య ఆరోగ్య, వైద్య విద్య, కుటుంబ సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి విడదల రజని అన్నారు. శుక్రవారం పెందుర్తి లో 20 కోట్ల 50 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన 30 పడకల సామాజిక ఆసుపత్రి మరియు చినముషిడివాడలో నిర్మించిన వై.ఎస్.ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్య, వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పుల తీసుకువస్తున్నారని తెలిపారు. ఈ ఆసుపత్రిలో 24/7 వైద్యం అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. ఉగాది నాటికి ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ అనే పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో 42 అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరు చేయడమైందని, వాటిలో 37 నిర్మాణాలు పూర్తయ్యాయని, 5 నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు.

జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల్లో ఎల్లవేళలా సేవలందించడానికి కావలసిన సిబ్బందిని, మందులను అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో నెలకి ఒక మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. మందులు కూడా ఉచితంగా అందజేస్తామన్నారు.

నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మట్లాడుతూ జిల్లాలో గల ప్రతి యొక్క వార్డులో హెల్త్ సెంటర్లను ప్రారంభించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు.

పెందుర్తి శాసనసభ్యులు అదీప్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్య, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ ఆసుపత్రిలో అదనంగా 12 రూములతో పాటు ఒక మార్చురీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జగనన్న పాలనలో ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్ర, ఆర్డీఓ బాస్కర్ రెడ్డి, డియమ్ & హెచ్ఓ డా.జగదేశ్వర రావు, డిసిహెచ్ఎస్ డా.రమేష్ కిషోర్ , కార్పొరేటర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాయుగుండంగా మారిన అల్పపీడనం రాయలసీమకు వర్షసూచన



బంగాళాఖాతంలో వాయిగుండంతో రానున్నరెండు రోజుల్లో నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, ప్రకాశం జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారినట్లు వివరించింది. బంగాళాఖాతంలో వాయిగుండంతో రానున్నరెండు రోజుల్లో నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, ప్రకాశం జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాయితాయిమురణ శాఖ తెలిపింది. నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారినట్లు వివరించింది.

**తమిళనాడు:** ఈ వాయుగుండం శ్రీలంకలోని ట్రింకోమలికి తూర్పు ఈశాన్యానికి 420 కి.మీ, తమిళనాడులోని నాగపట్టణం దక్షిణ ఆగ్నేయాయినికి 600 కి.మీ, చెన్నైకి ఆగ్నేయంగా 690 కి.మీ దూరంలో (మిగతా 2లో)

### సిక్కింలో ఘోర రోడ్డు ప్రమాదం
## 16 మంది జవాన్‌ల దుర్మరణం



సిక్కిం: ఈశాన్య రాష్ట్రం సిక్కింలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జవాన్‌లతో వెళ్తున్న ఆర్మీ ట్రక్కు ఓ మూల మలుపు వద్ద అదుపు తప్పి లోయలోపడింది. ఈ ప్రమాదంలో 16 మంది జవాన్‌లు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. పలువురు జవాన్‌లకు గాయాలయ్యాయి. ప్రమాదం గురించిన సమాచారం అందిన వెంటనే రెస్క్యూ టీమ్స్ హుటాహుటిన అక్కడికి చేరుకున్నాయి.స్థానిక పోలీసులతో కలిసి సహాయక చర్యలు చేపట్టాయి. ట్రక్కు చాటేన్ నుంచి తంగూకు వెళ్తుండగా జెమా ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రెస్క్యూ బృందాలు గాయపడ్డ జవాన్‌లను, మృతదేహాలను బస్సు నుంచి వెలికి తీస్తున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వెంటవెంటనే ఆస్పత్రులకు తరలిస్తున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల్లో ముగ్గురు ఆర్మీ అధికారులు, 13 మంది సైనికులు ఉన్నారని ఆర్మీ ఉన్నతాధికారులు వెల్లడించారు.

## సచివాలయ వ్యవస్థ ద్వారా సుపరిపాలన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజలకు మంచి పరిపాలన అందించుటలో సచివాలయం వ్యవస్థ ముందుందని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో గుడ్ గవర్నన్స్ వారోత్సవాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో డిసెంబర్ 19 నుండి 25 తేది వరకు సుపరిపాలన వారాన్ని పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పబ్లిక్ సర్వీస్ డెలివరీ, ఆరోగ్యం, విద్య, గ్రీవెన్స్ సర్వీసులు, ప్రభుత్వకార్యాలయాలలో సుపరిపాలన పై జిల్లా, మండల స్థాయిలో డిస్సెమినేషన్ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించటంలో సచివాలయ వ్యవస్థ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. సచివాలయాలద్వారా గ్రామస్థాయిలోనే ఎ.పి.సేవాల పోర్టల్ ద్వారా ప్రజలకు కావలసిన సమస్త సేవలు పారదర్శకంగా అందిస్తున్నామని, దానివలన మండల స్థాయి కార్యాలయాలపై పని భారం తగ్గి, మరింత మెరుగైన సేవలు ప్రజలకు అందించుటకు సమయం చేకూరిందన్నారు. సచివాలయాల ద్వారా పౌర సేవలతోపాటు, రైతులకు కావలసిన సేవలు కూడా అందుతున్నాయని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకు కావలసిన సేవలు అందించుటకు ప్రభుత్వశాఖల పనితీరు మార్చుకోవాలన్నారు. అధికారులు తరచు ప్రజలను, రైతులకు కలవాలని, వారికి కావలసిన సేవలగూర్చి చర్చించాలన్నారు. దేశంలోనే ఎక్కడాలేని విధంగా ఒక్కరూపాయి కూడా ఖర్చు చేయకుండా వేల ఎకరాలను ప్రజా ప్రయోజనాల నిమిత్తం లేండ్ పూలింగు విధానం ద్వారా సేకరించడం జరిగిందని, పారదర్శక, సుపరిపాలనతోనే అది సాధ్యమైనదని తెలిపారు. సేకరించిన భూమిని అభివృద్ధిచేసి పేదలకు ఇళ్లు కట్టుకొనుటకు పంపిణీ (మిగతా 2లో)

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ
వధూవరుల వివాహ పరిచయ వేదిక
తేదీ:25డిసెంబర్ 2022
ఉదయం 10గంటల నుండి.
వేదిక: శ్రీ కామాక్షి పీఠం, కృష్ణా రావు వీధి
కూచిమంచి వారి అగ్రహారం
అమలాపురం, కోనసీమ జిల్లా.
అన్ని వయసుల వారికి తగిన
సుమారు 500మంది వధూవరుల వివరములు కలవు.
ఒక సారి రిజిస్ట్రేషన్ చేయండి
వివాహం కుదిరేవరకు సేవలు పొందండి.
ఆరేళ్లలో 1200 పైగా వివాహాలు జరిగిన
విజయవంతమైన వివాహ వేదిక
జనహిత మ్యాట్రిమోనీ, విశాఖపట్నం.
ఫోన్లు: అమలాపురం: 85558 06336 హరి.
విశాఖపట్నం: 9393949345,
కాకినాడ: 99494 13661 కె.బి.రామారావు &
7013118088.ఆర్.వి.టి. సత్యనారాయణ
వైజాగ్ ఆఫీస్: 7382962196
8054841293 కె.వి.శర్మ

## (మొదటి పేజీ తరువాయిలు)

### కడప జిల్లా పర్యటనలో సీఎంచే పలు శంకుస్థాపనలు

వాళ్లని అడిగేవాళ్లు.. లంచాలు అడిగేవాళ్లని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు అర్హత ఉంటే చాలూ.. నేరుగా అందుతోందని అన్నారు.

**ఇక్కడే నా రాజకీయం**

ఈ రాష్ట్రం కాకపోతే మరో రాష్ట్రమని, ఈ పార్టీ కాకపోతే మరోపార్టీ అని చంద్రబాబులా, చంద్రబాబు దత్తపుత్రుడు మాదిరిగా ఈ భార్యకాకపోతే మరో భార్య అని తాను అనననని, ఇదే నా రాష్ట్రం, ఇక్కడే నా నివాసం, ఇక్కడే నా మమకారం, ఇక్కడి ఐదు కోట్ల ప్రజలే నా కుటుంబం, ఇక్కడే నా రాజకీయం, ఇక్కడి ప్రజల ఇంటింటి సంతోషమే నా విధానమని గట్టిగా నినదించారు సీఎం జగన్ .

నాయకుడంటే.. విశ్వసనీయత ఉండాలి. మాట మీద నిలబడాలి. అతన్ని చూసి ప్రతీ కార్యకర్త కాలర్ ఎగరేసుకునేలా ఉండాలి. మీ బిడ్డను ఇప్పుడు గర్వంగా చెప్తున్నా.. పవిత్రంగా భావించే మేనిఫెస్టోలోని 98 శాతం హామీలను నెరవేర్చింది ఈ ప్రభుత్వం. ఇవాళ ప్రతీ కార్యకర్త ప్రతీ గడప గడపకు వెళ్లి "అన్న ముఖ్యమంత్రి అయ్యాడు. హామీలు నెరవేరాయి'' గర్వంగా కాలర్ ఎగరేసి చెప్పగలుగుతున్నారు. కానీ కొందరు ఉంటారు. ఎన్నికలప్పుడు వస్తారు. మాయ మాటలు చెప్తారు. మేనిఫెస్టోను చెత? బుట్టలో పడేస్తారు. అలాంటి వాళ్లకు.. మాట మీద నిలబడే మీ బిడ్డ వైఎస్ జగన్‌కు యుద్ధం జరుగుతోంది. రాబోయే ఎన్నికల్లో మీ బిడ్డ నమ్ముకునేది దేవుడ్ని, మిమ్మల్ని. మంచి చేశాం అని సగర్వంగా చెప్పగలుగుతున్నా. ఎన్నికలు వస్తాయి.. పోతాయి. కానీ, మంచి చేస్తే.. చనిపోయినా అవతలి వాళ్ల గుండెలో బతుకుతాడు. అది ఒక వరం. దాని కోసం మాత్రమే మీ బిడ్డ వైఎస్ జగన్ పాకులాడుతాని స్పష్టం చేశారాయన.

### వాయుగుండంగా మారిన అల్పపీడనం
### రాయలసీమకు వర్షసూచన

కేంద్రీకృతమైందని పేర్కొంది. వచ్చే 24 గంటల్లో ఈ వాయుగుండం ఉత్తర వాయవ్య దిశగా కదిలి, పశ్చిమ నైరుతి దిశగా శ్రీలంక మీదుగా కొమోరిన్ ప్రాంతం వైపు వెళ్లే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**చలి తీవ్రత:** ఇటు తెలంగాణలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. తూర్పు, ఈశాన్య భారత ప్రాంతాల నుంచి తక్కువ ఎత్తులో గాలులు వీస్తుండటంతో రాష్ట్రంలో చలి అధికమవుతుందని వాతావరణ అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

కుమ్రం భీం ఆసిఫాబాద్ జి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 10.4 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా.. ఆదిలాబాద్ జిల్లాలో 10.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 11.4 డిగ్రీలు, నిర్మల్ జిల్లాలో 11.7 డిగ్రీలు, మంచిర్యాల జిల్లాలో 12.7, సిద్దిపేట జిల్లా అంగడి కిష్టాపూర్‌లో 13.1 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదయింది.

### సచివాలయ వ్యవస్థ ద్వారా సుపరిపాలన

చేస్తున్నామని, డెవలప్ మెంటుకు కూడా పూలింగుద్వారానే నిధులు సమకూర్చుకొంటున్నట్లు తెలిపారు. అదే విధంగా పారదర్శకంగా భూముల రీసర్వే ప్రక్రియ చేపట్టినట్లు కలెక్టరు తెలిపారు. వంద సంవత్సరాల తరువాత చేపట్టిన రీ సర్వే ప్రక్రియ ద్వారా భూయజమాలకు భవిష్యత్తులో ఎటువంటి యిబ్బందులు లేకుండా రికార్డులు స్వచ్ఛీకరణచేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ విద్యాశాఖ ద్వారా పారదర్శక, సుపరిపాలన అందించుటకు చేపట్టిన సంస్కరణలు, వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని గూర్చి వివరించారు. విద్యాశాఖలో ఉపాధ్యాయులు, విద్యార్థుల రోజువారీ అటెండెన్స్, ఎనభైమూడు వేల మంది విద్యార్థుల మధ్యాహ్నబోజన పథకం, పాఠశాలల అభివృద్ధికి చేపట్టిన నాడు-నేడు పనులు, పద్నాలుగు వేల మంది టీచర్ల సర్వీసు వివరాలు, ట్రాన్స్ ఫర్లు, పరీక్షలు నిర్వహణ తదితర అంశాలకు సంబంధించిన పనులను రియల్ టైం గవర్నెన్స్, స్కూల్ ఇనఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా పారదర్శకంగా చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల హాజరు సమాచారాన్ని సచివాలయం, వాలంటీర్ల ద్వారా పంచుకొనుటవలన డ్రాప్ అవుట్, తరచు బడిమానివేయు సమస్యలను అధిగమిస్తున్నట్లు తెలిపారు.

జిల్లా సర్వేయరు చంద్రశేఖర్ ప్రభుత్వం పారదర్శకత అమలు చేస్తూ చేపట్టిన సర్వే విధానం గురించి వివరించారు. రికార్డులు స్వచ్ఛీకరణ చేస్తున్నామని, రైతు భాగస్వామ్యంతో, వారి సమక్ష్యంలోనే మొత్తం ప్రక్రియ పూర్తిచేస్తున్నట్లు తెలిపారు.

జి.వి.యం .సి., వైద్యశాఖల అధికారులు వారిశాఖలలో అమలు చేస్తున్న పరిపాలన విధానం గూర్చి తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, అదనపు జిల్లా ఇన్ఫర్వేటిక్స్ అధికారి ఎస్.హెచ్.పాషా, జిల్లా అధికారులు హాజరైనారు.

## కరోనా బూస్టర్ డోస్ గా ముక్కులో చుక్కల మందు

**న్యూఢిల్లీ:** హైదరాబాద్ కు కంపెనీ భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన ఇంట్రా నాసల్ కోవిడ్ వ్యాక్సిన్ (ముక్కులో వేసే చుక్కల మందు టీకా)కు అనుమతి మంజూరు చేసినట్టు, దీన్ని కోవిన్ యాప్ లో చేర్చనున్నట్టు కేంద్ర ఆరోగ్య మంత్రి మన్ సుఖ్ మాండవీయ ప్రకటించారు. దీన్ని బూస్టర్ డోస్ గా తీసుకోవచ్చని, ముందుగా ప్రైవేటు హాస్పిటల్స్ లో అందుబాటులోకి వస్తుందని అధికార వర్గాలు తెలిపాయి. నేటి నుంచి కోవిడ్ టీకాల కార్యక్రమంలో దీన్ని కూడా చేర్చినట్టు పేర్కొన్నాయి. కోవిన్ యాప్ లో నాసల్ టీకాను శుక్రవారం సాయంత్రానికి యాడ్ చేయనున్నట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో అధికారికంగా దీన్ని ఎవరైనా తీసుకునేందుకు వీలుంటుంది. టీకా సర్టిఫికేషన్ కూడా యాప్ నుంచి తీసుకోవడం సులభమవుతుంది. కరోనా మొదటి రెండు డోసులు తీసుకున్న వారు బూస్టర్ డోస్ కు అర్హులు. కోవాగ్జిన్, కొవిషీల్డ్ తీసుకున్న వారు అవే కంపెనీ బూస్టర్ టీకాలు తీసుకోవచ్చు. వాటికి బదులు నాసల్ టీకాను కూడా తీసుకోవచ్చు

## జివిఎంసిలో మెగా ఉచిత వైద్య శిబిరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జివిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు ఉద్యోగులకు మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిభిరాన్ని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులలో పనిభారం, ఒత్తిడి వలన ఆరోగ్యాపు సమస్యలు ఏర్పడతాయని, సరైన సమయంలో వైద్య సలహా తీసుకోక పోవడం వలన ప్రమాదం కలిగే అవకశం వుందని, ఉద్యోగుల శ్రేయస్సు కోరి మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సుమారు 90 మందికి నేడు వైద్య పరీక్షలు నిర్వహించారని, వాటిలో ముఖ్యంగా బ్లడ్ ప్రెజర్, ఇసిజి, షుగర్, హార్ట్, కార్డియోలజిస్ట్, కళ్ళు, ఎముకల విభాగం లాంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగు సూచనలు ఇచ్చారని తెలిపారు. అనంతరం డిప్యుటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ ఉద్యోగులు పని ఒత్తిడిలో పడి తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, ఒత్తిడి తట్టుకునేందుకు ఆరోగ్య సూత్రాలు పాటించాలని, ఇటువంటి మెడికల్ క్యాంపుల ద్వారా ఆరోగ్య పరీక్షలు చేసుకొని డాక్టర్ల సలహాలతో తగిన మందులు వాడాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎ.ఓ. పద్మజ, మెడికవర్ హాస్పిటల్ నుండి కార్డియోలజిస్ట్ డాక్టర్ అశ్విన్, ఆర్థోపెడిక్ డాక్టర్ వర్మ, ఐ స్పెషలిస్ట్ డాక్టర్ మైథిలి, మెడికవర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శోభా హైమావతి సమక్షంలో గ్రామ, వార్డు సచివాలయాల కన్వీనర్ల నియామకం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం పార్వతిపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో నియోజకవర్గ పరిశీలకులు శోభ హైమావతి సమక్షంలో శుక్రవారం నాడు క్యాంప్ కార్యాలయంలో గ్రామ మరియు వార్డు సచివాలయంల కన్వీనర్లు నియామకం ప్రక్రియ చేపట్టడం జరిగినది. నియోజకవర్గం పరిధిలో మొత్తం 76 సచివాలయంలు ఉండగా అందులో మూడు మండలాలకు చెందిన 61 గ్రామ సచివాలయంలు, 15 వార్డు సచివాలయంలు కలవు. ఒక్కో సచివాలయానికి ముగ్గురు చెప్పున పార్టీ కన్వీనర్లు అందులో ఒకరు మహిళా కన్వీనర్ నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మొత్తం నియోజకవర్గ పరిధిలో 228 మంది పార్టీ కన్వీనర్లును నియమించగా అందులో 76 మహిళా కన్వీనర్లును నియమించడం జరిగింది.సచివాలయంల కన్వీనర్లు అంతా కలిసి వారి వారి సచివాలయంల పరిధిలో గల గ్రామాలలో, వార్డులలో వాలంటీర్లుతో అతి త్వరలోనే వీరి సమక్షంలో ఒక్కో వాలంటీర్ పరిధిలో 2 గృహ సారథులను కూడా నియమించడం జరుగుతుంది అని వారందరితో కలిసి విస్తృతంగా ప్రజల్లోకి ప్రభుత్వ సంక్షేమ పథకాలును తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో పూర్తి స్థాయిలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని, మళ్లీ వచ్చే సాధారణ ఎన్నికల్లో వైసీపీ అధికారం తిరిగి అధికారం చేజిక్కించుకునెలా సీఎం వైఎస్ జగన్ మళ్లీ సీఎంగా చేసేందుకు ప్రతీ ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యం అని అందుకు అందరూ సిద్ధంగా ఉన్నారు అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు, వైసంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ ఛైర్ పర్సన్, వైస్ ఛైర్మన్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు, వార్డుల కౌన్సిలర్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైసిపి సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణపై మోదీ ప్రత్యేక శ్రద్ధ: జ్యోతిరాదిత్య సింధియా

**విజయవాడ, (పీఐబీ):** మోదీ ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిన రంగాల్లో ఆరోగ్య సంరక్షణ ఒకటి అని కేంద్ర పౌర విమానయాన, ఉక్కు శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. ఈరోజు ఢిల్లీలో విలేకరులతో శ్రీ జ్యోతిరాదిత్య సింధియా మాట్లాడారు. సమగ్ర ఆరోగ్య సంరక్షణకు విధానం అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం అనారోగ్యానికి కారణమయ్యే కారకాలను తొలగించడం, వ్యాధుల చికిత్స ను సమ్మిళితం చేయడం ద్వారా ఆరోగ్యంతో పాటు స్వస్థత పై దృష్టి సారించిందని అన్నారు. గత 7-8 ఏళ్లలో భారతదేశంలో ఆరోగ్య రంగంలో జరిగిన పని గత 70 సంవత్సరాల కాలంలో ఎప్పుడూ జరగలేదని ఆయన అన్నారు.

ప్రజలందరికి సరసమైన మరియు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందించడానికి గత 8 సంవత్సరాల కాలంలో ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని శ్రీ జ్యోతిరాదిత్య సింధియా అన్నారు.ఆరోగ్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని శ్రీ సింధియా అన్నారు. సరసమైన ధరకు చికిత్స, ఔషధాలు అందించడం, గ్రామ స్థాయిలో ఆధునిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అభివృద్ధి చేయడం, మానవ వనరుల అభివృద్ధి, వ్యాధి నివారణ ఆరోగ్య సంరక్షణ ప్రోత్సహించడం, ఆరోగ్య సంరక్షణ అందించడానికి పెంచడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం లాంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి వివరించారు.

ఆరోగ్య సంరక్షణలో 'అంత్యోదయ' దార్శనికతను అమలు చేయడం ద్వారా మోదీ ప్రభుత్వం నాణ్యమైన అత్యవసర ఆరోగ్య సంరక్షణ సేవలు మరియు సరసమైన ధరలకు మందులు అందుబాటులోకి తెచ్చిందని శ్రీ సింధియా అన్నారు. ఆయుష్మాన్ భారత్ లో భాగంగా అమలు జరుగుతున్న ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (పి ఎం-జె) ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం గా గుర్తింపు పొందిందని తెలిపారు.పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆర్థిక సహాయం అందిస్తుందని ఆయన అన్నారు. పీఎంజే కింద సుమారు 10.74 కోట్ల పేద, నిస్సహాయ కుటుంబాలు (సుమారు 50 కోట్ల మంది లబ్ధిదారులు) ద్వితీయ, తృతీయ స్థాయి ఆసుపత్రుల్లో చేరే సమయంలో ప్రయోజనం పొందుతున్నాయని అన్నారు. దేశంలో 17.6 కోట్ల ఆయుష్మాన్ కార్డులు మంజూరు అయ్యాయని శ్రీ సింధియా తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు 28,800 కి పైగా ప్రభుత్వ , ప్రైవేటు ఆసుపత్రులను గుర్తించామని ఆయన చెప్పారు. ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి పరియోజన (పిఎం బిజెపి) పథకం కింద దేశవ్యాప్తంగా ఉన్న 8,800 జన ఔషధి ఫార్మసీ అవుట్ కేంద్రాల్లో 1,800 కంటే ఎక్కువ మందులు సరసమైన మరియు అధిక నాణ్యత గల అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు.

ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజలకు దగ్గరగా ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకు రావడానికి చర్యలు అమలు చేస్తున్నాదని శ్రీ సింధియా తెలిపారు. దీనిలో భాగంగా స్థిరమైన ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అందించడానికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ , వెల్ నెస్ కేంద్రాలు ఏర్పాటు అవుతాయని శ్రీ సింధియా చెప్పారు. ఆరోగ్య సంరక్షణ అందించేందుకు గ్రామాల్లో పరీక్షల కోసం మెరుగైన సౌకర్యాలతో పరీక్ష కేంద్రాలు నెలకొల్పి సకాలంలో చికిత్స కోసం వ్యాధులను గుర్తిస్తున్నారని మంత్రి తెలిపారు. 2014కు ముందు దేశంలో 400 కంటే తక్కువ వైద్య కళాశాలలు ఉండేవని, గత ఎనిమిదేళ్లలో 200కు పైగా కొత్త వైద్య కళాశాలలు నెలకొల్పామని చెప్పారు. వైద్య విద్య ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు అమలు చేస్తున్నదని అన్నారు. దేశంలో 2014 కి ముందు ఏడు ఎయిమ్స్ మాత్రమే ఉన్నాయని తెలిపిన మంత్రి కేంద్ర ప్రభుత్వ పథకం కింద 22 కొత్త ఎయిమ్స్ ఏర్పాటుకు ఎయిమ్స్ ఆమోదం లభించింది అని అన్నారు.

యోగా మరియు ఆయుష్ పై ప్రజలకు అవగాహన ఎక్కువగా ఉందని మంత్రి తెలియజేశారు. ప్రపంచంలో యోగా పట్ల ఆకర్షణ పెరిగింది అని అన్నారు. స్వచ్ఛ భారత్ అభియాన్ అనేక వ్యాధుల నివారణకు సహకరించిందని తెలిపిన శ్రీ సింధియా పోషణ్ అభియాన్ మరియు జల్ జీవన్ మిషన్ పోషకాహార లోపాన్ని నియంత్రించడంలో సహాయపడు తున్నాయి అని తెలిపారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వల్ల మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు కూడా నగరాల వైద్యుల నుంచి ప్రాథమిక సంప్రదింపులు పొందగలుగుతున్నారని సింధియా అన్నారు. నేషనల్ టెలిమెడిసిన్ సర్వీస్-ఇ సంజీవని వ్యాధుల నిర్ధారణ, చికిత్స మరియు నిర్వహణ రిమోట్ గా ప్రారంభించడానికి ఐసిటి ని వినియోగిస్తున్నదని సింధియా వివరించారు. సమగ్ర డిజిటల్ ఆరోగ్య మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ను ప్రారంభించిందని సింధియా తెలిపారు.

### పంచాంగం

శనివారం 24-12-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత రుతువు
పుష్య మాసం

| | |
|---|---|
| తిథి | : శు. పాడ్యమి మ. 12.06 |
| నక్షత్రం | : పూర్వాషాఢ రా. 10.15 |
| వర్జ్యం | : ఉ. 09.34 ల 10.57 |


సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607

## నేడు శ్రీ స్వామినారాయణ గురుకులంలో ప్రధాని ప్రసంగం

**విజయవాడ, (పీఐబీ):** రాజ్‌కోట్‌లోని శ్రీ స్వామి నారాయణ్ గురుకులంలో 75వ అమృత మహోత్సవాల సందర్భంగా 2022 డిసెంబరు 24న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించనున్నారు. ఈ మేరకు ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో ఆయన వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ద్వారా పాల్గొంటారు.

రాజ్‌కోట్ సంస్థానంలో గురుదేవులు శాస్త్రీ మహారాజ్ శ్రీ ధర్మాజీవన్ దాసజీ స్వామి శ్రీ స్వామినారాయణ్ గురుకులాన్ని 1948లో ఏర్పాటు చేశారు. అటుపైన శాఖోపశాఖలుగా విస్తరించిన ఈ గురుకులం నేడు ప్రపంచవ్యాప్తంగా 40కిపైగా శాఖలు కలిగి ఉంది. వీటిలో 25,000 మందికిపైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ విద్యా సంస్థల్లో పాఠశాల నుంచి అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకూ విద్యనందిస్తారు.

## ఎన్ఎల్‌సి ఇండియా హాస్పిటల్‌లో అత్యాధునిక కార్డియాక్ సెంటర్

**విజయవాడ, (పీఐబీ):** ఎల్ఎల్‌సి ఇండియా హాస్పిటల్‌లో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌తో కూడిన కొత్త హై ఎండ్ కార్డియాక్ సెంటర్‌ను ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్ సిఎండీ శ్రీ రాకేష్ కుమార్ ప్రారంభించారు.

తమిళనాడులోని కడలూరు జిల్లాలో ఉన్న ఏకైక అధునాతన క్యాథ్ ల్యాబ్ ఇది. ఎన్ఎల్‌సి ఇండియా హాస్పిటల్ మరియు వాటాదారులచే సూచించబడిన రోగులకు కార్డియాలజీ ఔట్ పేషెంట్ సేవలు మరియు ఇన్‌పేషెంట్ చికిత్సను ఈ కేంద్రం అందిస్తుంది. కరోనరీ యాంజియోగ్రామ్, ఎమర్జెన్సీ మరియు ఎలక్టివ్ కరోనరీ పెరిఫెరల్ యాంజియోప్లాస్టీ, పేస్-మేకర్ ఇంప్లాంటేషన్ వంటి చికిత్సలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.

అన్ని వైద్యపరమైన అత్యవసర పరిస్థితులను నిర్వహించడానికి కేంద్రం సన్నద్ధమవుతుంది. క్యాథ్ ల్యాబ్ అన్ని సౌకర్యాలతో (3 ఈఆర్, 6 సిసియు, 2 రికవరీ, 5 వార్డులు, 6 సెమీ ప్రైవేట్ మరియు 3 సింగిల్ రూమ్ బెడ్‌లు) 25 పడకల కార్డియాక్ సౌకర్యంతో ఏర్పాటు చేయబడింది. వచ్చే నెల నాటికి ఈ సదుపాయం పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుంది.

నెయ్‌వేలి టౌన్‌షిప్ ఏరియాలో ఐపీ ఆధారిత నిఘా వ్యవస్థ ప్రాజెక్ట్‌ను సెంట్రల్ కంట్రోల్ రూమ్‌లో కుమార్ ప్రారంభించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా నెయ్‌వేలి టౌన్‌షిప్‌లో భద్రతను మెరుగుపరచడం ఈ వ్యవస్థ యొక్క లక్ష్యం. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 13.40 కోట్ల వ్యయంతో 322 బుల్లెట్ కెమెరాలు మరియు 14 ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ కెమెరాలు, వ్యూహాత్మక మరియు కీలకమైన ప్రదేశాలలో ఏర్పాటు చేయబడ్డాయి.

## టెలికాం పరికరాల తయారీ సంస్థలకు మార్కెట్ మద్దతును అందించడానికి నిపుణుల బృందం

**విజయవాడ, (పీఐబీ):** చైనా నుంచి టెలికాం పరికరాల దిగుమతికి సంబంధించి టెలికాం పరికరాల తయారీ సంస్థల నుంచి ఫిర్యాదులు అందాయి. పరికరాలను సమకూర్చుకునే వేలంలో పాల్గొనడానికి అర్హత పొందేందుకు, స్థాపిత లేదా భారతదేశంతో భూ సరిహద్దులను పంచుకునే దేశాల్లో ప్రయోజనకరమైన యాజమాన్యాన్ని కలిగి ఉన్న కంపెనీల నమోదును భారత ప్రభుత్వం తప్పనిసరి చేసింది. అలాగే, దిగుమతి చేసుకున్న వస్తువుల గురించి తప్పుడు సమాచారం అందించడాన్ని నివారించడానికి హెచ్ఎస్ కోడ్‌లను క్రమబద్ధీకరించడానికి, వర్గీకరించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ), ప్రజా సేకరణలు (భారత్‌లో తయారీకి ప్రాధాన్యత) (పీపీపీ-ఎంఐఐ) వంటి పథకాల ద్వారా దేశీయ టెలికాం తయారీ పరిశ్రమ ప్రోత్సాహకాలు అందుకుంటోంది. దేశంలో టెలికాం, నెట్‌వర్కింగ్ ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించడం పీఎల్ఐ పథకం లక్ష్యం. అదే సమయంలో పీపీపీ-ఎంఐఐ విధానం దేశీయ తయారీదారులకు ప్రజా సేకరణల విషయంలో ప్రాధాన్యత ఇస్తుంది. దేశీయంగా తయారైన పరికరాల ఎగుమతిని ప్రోత్సహించే చర్యలను సిఫార్సు చేసేందుకు టెలికమ్యూనికేషన్స్ విభాగం ఒక నిపుణుల కమిటీని నియమించింది. 10.03.2021న, టెలికాం లైసెన్స్‌లలో ఒక సవరణను టెలికమ్యూనికేషన్స్ విభాగం జారీ చేసింది. లైసెన్స్‌దారులంతా తమ టెలికాం నెట్‌వర్కుల ద్వారా విశ్వసనీయ ఉత్పత్తులను మాత్రమే 15.06.2021 నుంచి అందుబాటులోకి తీసుకురావాలని ఆ సవరణలో ఆదేశించడం జరిగింది. టెలికమ్యూనికేషన్ పరికరాలు విశ్వసనీయ ఉత్పత్తులో, కాదో అంచనా వేయడానికి, లైసెన్సుదార్లకు తెలియజేయడానికి వీలు కల్పించేలా ఒక పోర్టల్‌ను (www.trustedtelecom.gov.in) కూడా ప్రారంభించడం జరిగింది. రాజ్యసభలో అడిగిన ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం రూపంలో సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి శ్రీ దేవుసిన్హ్ చౌహాన్ ఇవాళ ఈ సమాచారాన్ని అందించారు.

# వి-శాఖ సమాచారమ్

శనివారం 24-12-2022


## ఎక్స్‌బిబి వేరియంట్

కింది సమాచారానికి శ్రద్ధ చూపుదాం:

COVID-Omicron XBB కరోనావైరస్ యొక్క కొత్త వేరియంట్ విభిన్నమైనది, ప్రాణాంతకం మరియు సరిగ్గా గుర్తించడం సులభం కాదు కాబట్టి ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించమని సలహా ఇస్తున్నారు.

కొత్త వైరస్ COVID-Omicron XBB యొక్క లక్షణాలు క్రింది విధంగా ఉన్నాయి:

1. దగ్గు ఉండదు.
2. జ్వరం లేదు.

వీటిలో పరిమిత సంఖ్యలో మాత్రమే ఉంటాయి:

3. కీళ్ల నొప్పులు.
4. తలనొప్పి.
5. మెడలో నొప్పి.
6. ఎగువ వెన్నునొప్పి.
7. న్యుమోనియా.
8. సాధారణంగా ఆకలి ఉండదు.

COVID-Omicron XBB డెల్టా వేరియంట్ కంటే 5 రెట్లు ఎక్కువ వైరస్ మరియు దాని కంటే ఎక్కువ మరణాల రేటును కలిగి ఉంది.

పరిస్థితి తీవ్ర తీవ్రతకు చేరుకోవడానికి తక్కువ సమయం పడుతుంది మరియు కొన్నిసార్లు స్పష్టమైన లక్షణాలు ఉండవు.

మరింత జాగ్రత్తగా ఉందాం!

వైరస్ యొక్క ఈ జాతి నాసోఫారింజియల్ ప్రాంతంలో కనిపించదు మరియు సాపేక్షంగా తక్కువ వ్యవధిలో నేరుగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది.

Covid-Omicron XBBతో బాధపడుతున్న అనేక మంది రోగులు అఫెబ్రిల్ మరియు నొప్పి లేనివారుగా వర్గీకరించబడ్డారు, అయితే ఎక్స్-కిరణాలు తేలికపాటి ఛాతీ న్యుమోనియాను చూపించాయి.

కోవిడ్-ఒమిక్రాన్ ఎక్స్‌బిబికి నాసికా శుభ్రముపరచు పరీక్షలు తరచుగా ప్రతికూలంగా ఉంటాయి మరియు తప్పుడు ప్రతికూల నాసోఫారింజియల్ పరీక్షల కేసులు పెరుగుతున్నాయి.

అంటే వైరస్ సమాజంలో వ్యాప్తి చెందుతుంది మరియు నేరుగా ఊపిరితిత్తులకు సోకుతుంది, ఇది వైరల్ న్యుమోనియాకు కారణమవుతుంది, ఇది తీవ్రమైన శ్వాసకోశ బాధను కలిగిస్తుంది.

Covid-Omicron XBB చాలా అంటువ్యాధి, అత్యంత వైరస్ మరియు ప్రాణాంతకమైనదిగా ఎందుకు మారిందని ఇది వివరిస్తుంది.

జాగ్రత్త, రద్దీగా ఉండే ప్రదేశాలను నివారించండి, బహిరంగ ప్రదేశాల్లో కూడా 1.5 మీటర్ల దూరం ఉంచండి, డబుల్ లేయర్ మాస్క్ ధరించండి, తగిన మాస్క్ ధరించండి, తరచుగా చేతులు కడుక్కోండి, ప్రతి ఒక్కరూ లక్షణరహితంగా ఉన్నప్పటికీ (దగ్గు లేదా తుమ్ములు లేవు).

Covid-Omicron XBB యొక్క ఈ తరంగం కోవిడ్-19 యొక్క మొదటి తరంగం కంటే ఘోరమైనది. కాబట్టి మనం చాలా జాగ్రత్తగా ఉండాలి మరియు కరోనావైరస్కు వ్యతిరేకంగా అనేక పటిష్ట జాగ్రత్తలు తీసుకోవాలి.

మీ స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో అప్రమత్తమైన సంభాషణను నిర్వహించండి.

ఈ సమాచారాన్ని మీ వద్ద ఉంచుకోవద్దు, దయచేసి ఇతర కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో భాగస్వామ్యం చేయండి.

## శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో భారీ ఎత్తున అన్న సమారాధన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా అమ్మవారికి మహా నైవేద్యం సమర్పించడంతోపాటు భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ప్రముఖ వర్తకులు మల్ల జగ్గప్పారావు కుటుంబ సభ్యులు అమ్మవారికి నైవేద్యం సమర్పించడంతోపాటు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో అమ్మవారి భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని నూకాంబిక అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు

## వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన అవసరం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వినియోగదారుల హక్కులు, బాధ్యతలు పట్ల విద్యార్థులు ఇప్పటినుండి అవగాహన కలిగించుకోవాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి చెప్పారు. శుక్రవారం స్థానిక రోటరీ క్లబ్ లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ వారోత్సవాల సందర్భంగా "వినియోగదారుల కమిషన్‌లో సమర్థవంతంగా పరిష్కరించుట" పై వివిధ కళాశాలల లతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికి వినియోగదారుల హక్కులు గుర్చి తెలియజేయాలన్నారు. వివిధ రకాల వస్తువులు ఉపకరణాలు ఆహార పదార్థాలపై ముద్రించిన కనీస ధరలు, ఉపయోగించే ఆఖరి తేదీ (ఎక్స్పైరీ డేట్) గురించి చెప్పాలన్నారు. అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నప్పటికీ సరియైన అవగాహన లేక వినియోగదారులకు పూర్తి న్యాయం జరగట్లేదన్నారు.ముఖ్య అతిథిగా హాజరైన వినియోగదారుల కోర్టు జడ్జి వెంకటేశ్వరి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారులు తమ హక్కులను తెలుసుకోవడంలో చాలా వెనుకబడి ఉన్నారని చెప్పారు. వినియోగదారుల హక్కుల పట్ల విస్తృతమైన లోతైన ప్రచారం జరగవలసి ఉందన్నారు. తాము మోసపోయినట్లు తెలిసిన తరువాత ఫిర్యాదు చేయడం మొదలు నష్టపరిహారం పొందడం వరకు అవగాహన కలిగించవలసి ఉండదన్నారు. వినియోగదారుల హక్కుల పరిధి విస్తృతమవుతున్నదని తెలియజేశారు. అదేవిధంగా వ్యాపారాత్మక సేవలు చట్టం కిందికి వస్తాయని బతుకుతెరువు కొరకు అందించే సేవలు రావని చెప్పారు. వివిధ రంగాలలో చట్టం కిందకు వచ్చే సేవలను గుర్చి ఆమె వివరించారు.

మొదట జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. వినియోగదారుల హక్కుల పై వివిధ కళాశాలల్లో నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలోఅడిషనల్ డీఎం అండ్ హెచ్వో శారదాబాయి, డీఎస్‌ఓ కె వి ఎస్ ఎం ప్రసాద్, జిల్లా వృత్తి విద్యా అధికారి ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ పి.రంగారెడ్డి, అనకాపల్లి తాసిల్దార్ గంగాధర్ రావు వివిధ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహనతోనే మోసాలకు చెక్



**విజయనగరం:** చట్టాలపై అవగాహన, లోకజ్ఞానం పెంచుకోవటం ద్వారా మోసాలకు చెక్ పెట్టగలమని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి పేర్కొన్నారు. నేటి సమాజంలో రోజురోజుకూ మోసాలు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టేందుకు ప్రజలు అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రాథమికంగా మోసాలకు గురికాకుండా ఉండాలనే ఏ వస్తువు కొన్నా బిల్లు తీసుకోవాలని చెప్పారు. బిల్లు మన చేతిలో ఉంటే ఒక వేళ మోసపోయిన పక్షంలో పోరాడటానికి వీలు కలుగుతుందని హితవు పలికారు. బీఎస్ఐ ప్రమాణాలు పాటించి తయారు చేసిన కంపెనీల వస్తువులనే కొనుగోలు చేయాలని సూచించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక రెవెన్యూ కల్యాణ మండపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

వినియోగదారులు తమ హక్కుల గురించి బాధ్యతల గురించి తెలుసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆఫర్ల మోజులో పడి మోసపోవద్దని, వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. కేవలం పుస్తక జ్ఞానంపై ఆధారపడకుండా లోకజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. యువత స్వయం ఉపాధికి ప్రాధాన్యత ఇవ్వటం ద్వారా జీడీపీ పెరుగుదలకు దోహదపడాలని హితవు పలికారు. ప్రధాన మంత్రి ఇచ్చిన పిలుపు మేరకు 2047 నాటికి సగటు పౌరుడు మోసపోని.. ఇతరులను మోసం చేయని వ్యవస్థ ఏర్పడాలని కోరుకుంటున్నానని ఆమె ఈ సందర్భంగా తన అభిప్రాయాన్ని తెలిపారు.

**ఫోరం ద్వారా సులభంగా న్యాయ సేవలు**

వినియోగదారుల కమిషన్ జిల్లా అధ్యక్షుడు ఆర్. నాగసుందర్ మాట్లాడుతూ వినియోగదారుల ఫోరం ద్వారా మోసపోయిన వారికి సులభంగా న్యాయ సేవలు అందుతాయని తెలిపారు. లాయర్ సహాయం కూడా లేకుండా వినియోగదారుడే స్వయంగా కేసు ఫైల్ చేసుకోవచ్చని, ఫోరం ద్వారా అన్ని రకాల సేవలు అందుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, అప్పుడే మోసాలను అరికట్టగలమని అన్నారు. అనవసరమైన యాప్‌లను ఆశ్రయించవద్దని సూచించారు. వినియోగదారులు కమిషన్ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

**చైతన్యం తీసుకురావాలి..**

ఇలాంటి సదస్సులకు హాజరవటం ద్వారా ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చని సచివాలయ సిబ్బందిని ఉద్దేశించి జేసీ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేయటం ద్వారా వారిలో చైతన్యం తీసుకురావాలని ఆయన సూచించారు. వినియోగదారులు ఫిర్యాదుల విధానం గురించి అవగాహన పెంచుకోవాలని, తద్వారా న్యాయం పొందాలని చెప్పారు. ఈ-కామర్స్ ప్లాట్ ఫార్మ్స్ గురించి తెలుసుకోవాలని సూచించారు. 2047 నాటికి ప్రతి ఒక్కరూ ఆర్థిక స్వావలంబన సాధించాలని కోరుకుంటున్నానని తన అభిప్రాయాన్ని తెలిపారు.

బీఐఎస్ (బ్యూరో ఆఫ్ స్టాండర్డ్స్) జాయింట్ డైరెక్టర్ సుజాత, తూనికలు, కొలతల విభాగం డిస్ట్రిక్ట్ కంట్రోలర్ జనార్ధన్, కమర్షియల్ ట్యాక్స్, సైబర్ క్రైం తదితర విభాగాల నుంచి హాజరైన అధికారులు వారి శాఖల కార్యకలాపాల గురించి, ప్రజలకు అందించే సేవల గురించి వివరించారు.

వేడుకల్లో భాగంగా లీగల్ మెటరాలజీ, డ్రగ్స్ అండ్ కంట్రోలర్, జీఎస్టీ, ఫుడ్ సేఫ్టీ, స్త్రీ శిశు, సంక్షేమ శాఖ, మార్కెటింగ్, మార్క్‌ఫెడ్, సివిల్ సప్లై, ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలు ఏర్పాటు చేసిన ప్రదర్శన శాలలను జిల్లా కలెక్టర్, వినియోగదారుల కమిషన్ జిల్లా ప్రెసిడెంట్, జాయింట్ కలెక్టర్, ఇతర జిల్లా స్థాయి అధికారులు సందర్శించారు. వాటి ఆవశ్యకతను నిర్వాహకులు అతిథులకు, వినియోగదారులకు వివరించారు. కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డీఎం మీనాకుమారి, డీఎస్వో మధుసూధన్ రావు, సీపీవో బాలాజీ, ఐసీడీఎస్ పీడీ శాంతకుమారి, లీగల్ మెటరాలజీ డిస్ట్రిక్ట్ కంట్రోలర్ జనార్ధన్, అసిస్టెంట్ కంట్రోలర్ రాధాకృష్ణ, డ్రగ్స్ కంట్రోల్ విభాగం ఏడీ రజిత, డ్రగ్స్ కంట్రోలర్ భారతి, మార్కెటింగ్ శాఖ ఏడీ శ్యామ్ కుమార్, వినియోగదారుల కమిషన్ సభ్యులు అశోక్ శర్మ, శ్రీదేవి, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం సభ్యులు చదలవాడ ప్రసాద్, సచివాలయాల జిల్లా కో-ఆర్డినేటర్ అశోక్, బీఐఎస్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీఎంఎఫ్ పనులను వేగవంతం చేయాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ జిల్లాలో జిల్లా ఖనిజ ఫౌండేషన్ (డీఎంఎఫ్) కింద మంజూరైన పనులను వేగవంతం చేసి పూర్తిచేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానందహాల్‌లో కలెక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన జిల్లా ఖనిజ ఫౌండేషన్ (డీఎంఎఫ్) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ డా. కృతికా శుక్లా.. కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, మైన్స్ అండ్ జియాలజీ డీడీ ఇ.నరసింహారెడ్డితో కలిసి డీఎంఎఫ్‌కు సమకూరిన మొత్తం, వివిధ పనులకు చేసిన ఖర్చు, ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో పురోగతి, కొత్త పనుల ప్రతిపాదనలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో తొమ్మిది మండలాల పరిధిలో మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నాయని.. ఈ కార్యకలాపాలతో ప్రత్యక్షంగా (10 కి.మీ. పరిధి), పరోక్షంగా (10-25 కి.మీ. పరిధి) ప్రభావితమవుతున్న గ్రామాలు/ ఆవాసాల్లో డీఎంఎఫ్ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కాకినాడ జిల్లాలో దాదాపు రూ. 11 కోట్లతో చేపట్టిన 51 పనులను వీలైనంత త్వరగా పూర్తిచేసేందుకు గ్రామీణ నీటి సరఫరా, సర్వ శిక్షా అభియాన్‌బీ రహదారులు, భవనాలు శాఖబీ పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాజాగా జరిగిన సమావేశంలో రూ. 2 కోట్ల అంచనాలతో ఏలేశ్వరం- తుని, కత్తిపూడి రోడ్డు పనులతో పాటు ప్రత్తిపాడు, రౌతులపూడి, శంఖవరం, తుని, తొండంగి మండలాల్లో ఇరిగేషన్ వ్యవస్థల ఆధునికీకరణ, హాస్టల్ బ్లాకుల నిర్మాణం తదితరాలకు సంబంధించి మొత్తం రూ. 4.57 కోట్లతో పది పనులకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఈ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. అదే విధంగా గొల్లప్రోలు, యండమూరు పరిధిలో రబీలో సాగుకు ఇబ్బంది లేకుండా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని చిన్నపాటి లిఫ్ట్ పునరుద్ధరణ, అక్విడెక్ట్ అత్యవసర పనుల వివరాలను కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు సమావేశం దృష్టికి తీసుకురాగా.. ఈ పనులకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, ఆర్ అండ్ బీ ఎస్ఈ హరిప్రసాద్ బాబు, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎం.శ్రీనివాసురావు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎం.శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

## రహదారుల అభివృద్ధిపై గడ్కరీ కి ఎంపీ సత్యవతి వినతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సబ్బవరం జంక్షన్ నుంచి నర్సీపట్నం మీదుగా తుని వరకు గల రాష్ట్ర రహదారిని జాతీయ నాలుగు లైనుల రహదారిగా మార్పు చేయవలసిందిగా కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి కోరారు. పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య దృష్ట్యా ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా సబ్బవరం జంక్షన్ నుంచి తుని వరకు రహదారిని జాతీయ నాలుగు లైన్ల రహదారిగా విస్తరణ చేయాలని కోరారు.

అదేవిధంగా అనకాపల్లి - ఆనందపురం జాతీయ రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని, ఈ రోడ్డు నిర్మాణం కోసం వాడిన భారీ వాహనాల ద్వారా రాష్ట్ర రహదారులు బాగా పాడైపోయాయని త్వరితగతిన పునఃనిర్మాణం చేసి అప్పగించాలని మంత్రి కి లేఖ ద్వారా ఎంపీ విజ్ఞప్తి చేశారు.

## నీటి నిలువ వసతులు పెంచాలి



**పార్వతీపురం/కురుపాం/గుమ్మ లక్ష్మీ పురం, (విశాఖ సమాచారమ్):** నీటి నిలువ వసతులను పెంచాలని పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ అధికారులను ఆదేశించారు. కురుపాం మండలం కె కొత్తగూడ వద్ద వాటర్ షెడ్ పనులను ప్రాజెక్టు అధికారి శుక్ర వారం పరిశీలించారు. నీటి నిలువకు అవసరమగు ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని తద్వారా వర్షాకాలంలో నీరు నిలువ ఉండగలదని అన్నారు. వాటర్ షెడ్ పనులు, చెరువుల వలన భూగర్భ జలం విస్తరిస్తుంది చుట్టు పక్కల ప్రాంతాలు సారవంతం అవుతుందని అన్నారు. వివిధ రకాల పంటలు పండించి ఆదాయం సమకూర్చు కొనుటకు అవకాశం గిరిజనులకు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. మెట్ట ప్రాంతాల్లోను, అటవీ ప్రాంతంలోను నీటి వసతులు పెరగడం వలన వనాల విస్తరణకు అవకాశాలు పెరుగుతాయని ఆయన చెప్పారు. ఇంజినీరింగ్ అధికారులు తగు దృష్టి సారించాలని, పక్కా ప్రణాళికతో పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

**ఏకలవ్య పాఠశాల తనిఖీ**

గుమ్మ లక్ష్మీ పురం ఏకలవ్య పాఠశాలను ప్రాజెక్టు అధికారి తనిఖీ చేశారు. పాఠశాలలో వసతులను ఆయన పరిశీలించారు. ఆహార పదార్థాలు తయారీ, పాత్రలు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో రాజీ ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రామాణిక విద్యా బోధన ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారి జె. శాంతీశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల చీఫ్ వార్డెన్‌గా ఆచార్య జి.వీర్రాజు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్, కామర్స్ కళాశాల చీఫ్ వార్డెన్‌గా డాక్టర్ జి.వీర్రాజు నియమితులయ్యారు. శుక్రవారం ఏయూవీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ నుంచి ఉత్తర్వులను స్వీకరించారు. కార్యక్రమంలో ఆచార్య ఎన్.విజయ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ జి.వీర్రాజు ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఎం.ఏ పొలిటికల్ సైన్స్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేసారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్‌డి చేసారు. గతంలో పోస్ట్‌డాక్టరల్ ఫెలో(పిడిఎఫ్)కు సైతం డాక్టర్ వీర్రాజు ఎంపికయ్యారు. ఐసిఎస్ఎస్ఆర్ మేజర్ రీసెర్చ్ ప్రాజెక్టులను పూర్తిచేసారు. గ్రామీణాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్రను రచించగా, నోట్ల రద్దుపై ప్రభావంపై పుస్తకానికి సంపాదకత్వం వహించారు. జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లు పలు పరిశోధన పత్రాలను ప్రచురించారు.

## ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన వారం రోజులలో డబ్బులు రైతులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గరుగుబిల్లి మండలం సంతోషపురం రైతు భరోసా కేంద్రం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు.

ఈసందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కరణం రవీంద్ర,నాయకులు బి వి రమణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించినప్పటికీ దాన్యం కొనుగోలు సజావుగా సాగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు ప్రక్రియ జరుగుతుందని, రైస్ మిల్లర్లు బస్తా కి రెండు కిలోలు చెప్పున్న అదనంగా తీసుకొంటున్నారని విమర్శించారు. గరుగుబిల్లి మండలంలో రైతులు పండించిన ధాన్యాన్ని పాలకొండ లోని మిల్లులకు తరలించడం వలన రైతు లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.. ప్రభుత్వం ఇచ్చిన రవాణా చార్జీలు చాలక రైతులు వేలాది రూపాయలు భారాన్ని మోయాల్సి వస్తుందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం జంబ్లింగ్ పద్ధతిలో ధాన్యాన్ని తరలించే ప్రక్రియకు బదులు రైతులు తమకు నచ్చిన రైస్ మిల్లుకు ధాన్య%శీ% తరలించేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రతి మిల్లు పరిధిలో ఒక అధికారిని నియమించి ఆ అధికార సమక్షంలో ఆ మిల్లుకు చేరిన ధాన్యాన్ని దింపించే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. తేమ పేరుతో మిల్లర్లు అదనంగా ధాన్యం తీసుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలను నివారించాలని డిమాండ్ చేశారు.లేని యెడల రైతులను ఐక్యం చేసి ఆందోళన ఉధ్రుతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రైతు నాయకులు సూర్యనారాయణ, గోపాల్, ముసలినాయుడు, రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయపు పన్ను చెల్లించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** డ్రాయింగ్, డిస్బర్సింగ్ అధికారులు (డిడిఓ) తమ సిబ్బంది జీతభత్యాల నుండి ప్రతి నెల ఆదాయపు పన్ను చెల్లించాలని విశాఖపట్నం టిడిఎస్ రేంజ్ ఆదాయపు పన్ను శాఖ జాయింట్ కమీషనర్ శంకర్ పాండి అన్నారు. టిడిఎస్ పై డ్రాయింగ్, డిస్బర్సింగ్ అధికారులు (డిడిఓ)కు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం అవగాహన సదస్సును ఆదాయపు పన్ను శాఖ నిర్వహించింది.

ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ పాల్గొని మాట్లాడుతూ ఆదాయపు పన్ను చట్టం ప్రకారం ప్రతి నెల జీతభత్యాల నుండి పన్ను విధిగా చెల్లుంచాలన్నారు. ఆదాయపు పన్ను చెల్లించడంలో అలసత్వం వహిస్తే డిడిఓలపై అపరాధ రుసుం పడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆదాయపు పన్ను చెల్లింపులో అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అశ్రద్ధ వహించ వద్దని కోరారు. డిడిఓలు నెల వారి, త్రైమాసిక ఆదాయపు పన్ను రిటర్నులు విధిగా సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. సమయానుగునంగా పన్ను చెల్లింపు రిటర్నులు సమర్పించక పోతే డిడిఓలకు సెక్షన్ 234(ఇ) క్రింద రోజుకు రెండు వందలు చొప్పున అపరాధ రుసుం, ఖజానా అధికారులకు సెక్షన్ (జి) క్రింద ఐదు వందలు చొప్పున అపరాధ రుసుం విధించడం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రతి అంశాన్ని అన్ లైన్ లో పరిశీలించవచ్చుని, 24 సంఖ్య గల సర్క్యులర్ లో 2022 - 23 సంవత్సరంలో ఆదాయపు పన్ను లెక్కింపుపై స్పష్టమైన వివరణ ఉందని ఆయన పేర్కొన్నారు. సెక్షన్ 192 ప్రకారం డిడిఓ పన్ను మినహాయించాలని అన్నారు. డిడిఓలు విధిగా టి.ఎ.ఎన్ సంఖ్య పొందాలని, టి.ఎ.ఎన్ లేకపోవడం వలన సెక్షన్ 272 బిబి ప్రకారం పది వేల రూపాయలు అపరాధ రుసుం విధించడం జరుగుతుందని ఆయన చెప్పారు. టి.డి.యస్ మినహాయింపు చేయని డిడిఓలకు సెక్షన్ 201 క్రింద ఒక శాతం వడ్డీ, సెక్షన్ 271- సి క్రింద పన్ను మొత్తానికి శత శాతం అపరాధ రుసుం విధించడం జరుగుతుందని ఆయన అన్నారు. సెక్షన్ 192 (2బి) క్రింద ప్రతి ఉద్యోగి నుండి ఆదాయ వనరుల వివరాలను ఫారం 12బిబి లో తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు మాట్లాడుతూ టి.డి.ఎస్ పై ప్రతి డిడిఓకు సంపూర్ణ అవగాహన ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదాయపు పన్ను అధికారి వి. నాగ సూర్యా రావు, ఇనస్పెక్టర్లు పి.వి.రమేష్, పి. ఉమా మహేశ్వర రావు, జిల్లా కలెక్టర్ కార్యాలయ పాలన అధికారి ఆర్.ఉమా మహేశ్వర రావు, సిబ్బంది శ్రీనివాస రావు, డ్రాయింగ్, డిస్బర్సింగ్ అధికారులు పాల్గొన్నారు.

## మరో భారీ బ్యాంకింగ్ స్కామ్‌బీ రూ.4037 కోట్లకు కుచ్చుటోపీ పెట్టిన కంపెనీబీ సీబీఐ కేసు!

భారతదేశంలో వైట్ కాలర్ నేరాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. దేశంలో బ్యాంకులను మోసం చేస్తున్న ఘరానా కేటుగాళ్లు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. తాజాగా బ్యాంకులను మోసం చేసి రుణాలను తీసుకుని ఆ నిధులను, డమ్మీ ఖాతాలకు మళ్లించి, బ్యాంకులకు రుణాలు చెల్లించకుండా ఎగవేతకు పాల్పడుతున్న ఓ కంపెనీ గుట్టు రట్టు చేశారు సిబిఐ అధికారులు.

ఇప్పటికే దేశాన్ని దోచుకుని, బ్యాంకులకు కుచ్చు టోపీ పెట్టిన విజయ్ మాల్యా, మెహుల్ చోక్సీ, నీరవ్ మోడీ వంటి వారి విషయంలోనే ఇంకా వారి నుండి సొమ్ము వసూలు చెయ్యటానికి ప్రభుత్వం నానా ప్రయత్నాలు చేస్తుంది. ఇక తాజాగా మరో ఘరానా మోసం బయటపడింది.




**మరో భారీ బ్యాంకింగ్ స్కాం .. 4037 కోట్ల రూపాయల మోసం**

భారత దేశంలో తాజాగా మరొక భారీ బ్యాంక్ స్కాం వెలుగు చూసింది. 4037 కోట్ల రూపాయల మోసానికి పాల్పడ్డ కంపెనీ పై సీబీఐ కేసు నమోదు చేసింది. కలకత్తాకు చెందిన కార్పొరేట్ పవర్ లిమిటెడ్ కంపెనీ పై కేసు నమోదు చేసిన సీబీఐ అధికారులు ఈ కేసు నేపథ్యంలో దేశవ్యాప్తంగా 16 చోట్ల సోదాలు నిర్వహిస్తున్నారు.కార్పొరేట్ పవర్ లిమిటెడ్ కంపెనీ బ్యాంకుల నుండి రుణాలు తీసుకునే ఎగ్గొట్టారు అన్న ఆరోపణలపై సిబిఐ కేసులు నమోదు చేసింది.

**కంపెనీ యజమాని మనోజ్ జైశ్వాల్ సహా 13 మందిపై కేసులు**

కంపెనీ యజమాని మనోజ్ జైశ్వాల్ తో పాటుగా 13 మందిపై కేసులు నమోదు చేసిన సీబీఐ అధికారులు ఈ కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ కేసు లో భాగంగా విశాఖపట్నం, నాగపూర్, ముంబై, కలకత్తా, దుర్గాపూర్, రాంచీ, ఘజియాబాద్ లలోని 16 కార్పొరేట్ పవర్ లిమిటెడ్ కంపెనీకి చెందిన స్థావరాల పై దాడులు చేసిన సిబిఐ అధికారులు గురువారం నాడు సోదాలు నిర్వహించారు. మొత్తంగా చూస్తే కార్పొరేట్ పవర్ లిమిటెడ్ కంపెనీ రూ.4037.87 కోట్ల బ్యాంకు మోసానికి పాల్పడిందని సీబీఐ తన ఎఫ్ఐఆర్ లో పేర్కొంది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా .. 20 బ్యాంకుల కన్సార్టియం ఫిర్యాదుతో కేసు నమోదు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఇరవై బ్యాంకుల కన్సార్టియం ఫిర్యాదు మేరకు ఈ కేసును నమోదు చేసినట్లుగా తెలుస్తోంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెప్టెంబర్ 30వ తేదీ 2013న ఆరోపించిన కంపెనీ ఖాతాను ఎన్ పీ ఏ గా ప్రకటించింది. ఆపై ఖాతాలు 2019 అక్టోబర్ లో మోసపూరితంగా ప్రకటించబడ్డాయి. 2009 నుండి 2013 వరకు నిందితులు తారుమారు చేసిన ప్రాజెక్టు కాస్ట్ స్టేట్మెంట్లు, చెల్లించని బ్యాంక్ నిధులు, ట్రేడ్ రిసీవబుల్స్ మరియు సంబంధిత పార్టీలకు లావాదేవీలు సమర్పించారని, నిధులు డమ్మీ ఖాతాలకు మళ్ళించబడ్డాయని సిబిఐ అధికారులు ఈ కేసులో గుర్తించారు. అధికారులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్లో కంపెనీ మరియు దాని ప్రమోటర్లు దాని డైరెక్టర్ల పేర్లను ఏజెన్సీ పేర్కొంది.

## కలెక్టర్ కు జి.సి.సి డి.ఎం వీడ్కోలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సంయుక్త కార్యదర్శి హెూదాకు ఉద్యోగ ఉన్నతి పొందిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ వి. మహేంద్ర కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ను కలిసి పుష్ప గుచ్చం అందించి మరిన్ని ఉన్నత హెూదాలు పొందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఐటీ హబ్‌లో న్యూఇయర్ పార్టీలు, క్లబ్‌లు, పబ్‌లు, ఆపని చేస్తే బెల్ట్ తీస్తాం : ప్రతాప్ రెడ్డి!

**బెంగళూరు:** 2023కి స్వాగతం పలికేందుకు ఐటీ హబ్ బెంగళూరు సిద్ధమైంది. క్లబ్, పబ్, రిసార్ట్, రెస్టారెంట్ లు అన్నీ క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకలు వీరలెవెల్లో నిర్వహించడానికి సర్వం సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ సమయంలో అర్ధరాత్రి ఎక్కువగా పార్టీలు జరిగే అవకాశం ఉండటంతో బెంగళూరు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. న్యూ ఇయర్ సందర్భంగా బెంగుళూరులో జరిగే పార్టీలు, వేడుకలకు హాజరౌతున్న వారు బెంగళూరు నగర పోలీసులు విధించిన నియమాలు, అక్షలకు కట్టుబడి ఉండాలి. నియమాలు ఉల్లంఘిస్తే పోలీసులు బెల్ట్ తీస్తామని హెచ్చరించారు.

**ప్రతాప్ రెడ్డి ఆదేశాలు:** బెంగళూరు సిటీ పోలీస్ కమిషనర్ సిహెచ్ ప్రతాప్ రెడ్డి న్యూఇయర్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చెయ్యాలని పోలీసు ధికారులకు ఆదేశాలు జారీ చేశారు. క్రిస్మస్,



న్యూ ఇయర్ పార్టీలు నిర్వహించే వారు తమ అధికార పరిధి నుండి పోలీసు అనుమతిని తప్పనిసరిగా పొందాలని ప్రతాప్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

**పబ్ లు, క్లబ్ లు, రిసార్ట్ ల యాజమాన్యంతో మీటింగ్:** బెంగళూరు సిటీ పోలీసు కమీషర్ ప్రతాప్ రెడ్డి ఆయన కార్యాలయంలో హెూటళ్లు, క్లబ్బులు, ఇతర పార్టీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించారు. క్రిస్మస్, న్యూఇయర్ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాటించాల్సిన నిబంధనలను బెంగళూరు సిటీ పోలీసు కమీనర్ ప్రతాప్ రెడ్డి వివరించారు. మహిళా బౌన్సర్లు ఉండాలి అనుమతి లేకుండా నిర్వహించే పార్టీల నిర్వహకుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని బెంగళూరు పోలీసులు డిసైడ్ అయ్యారు. న్యూఇయర్ పార్టీలు నిర్వహించుకోవడానికి అనుమతుల కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు, నిర్వాహకులు తప్పనిసరిగా వారు హెూస్ట్ చేసే ఈవెంట్‌లు ఎలా ఉంటాయి అని పోలీసు అధికారులకు వివరంగా వివరించాలి. పార్టీలలో డ్రగ్స్, మత్తుమందు ఉపయోగించమని లిఖితపూర్వంగా హామీ ఇవ్వాల్సి ఉంది.

మైనర్లకు లిక్కర్ ఇస్తే బెల్ట్ తీస్తాము న్యూఇయర్ వేడుకల సమయంలో పిల్లలు, మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని బెంగళూరు సిటీ పోలీసు కమీషర్ ప్రతాప్ రెడ్డి పార్టీల నిర్వహకులకు సూచించారు. న్యూఇయర్ పార్టీల మార్గదర్శకాలు గతేడాది మాదిరిగానే ఉన్నాయని గుర్తు చేశారు. మైనర్లకు మద్యం అందించకూడదు, పార్టీల వేదిక వద్ద మహిళా బౌన్సర్లు కచ్చితంగా ఉండాలని సిటీ పోలీసు కమీషనర్ ప్రతాప్ రెడ్డి సూచించారని ఓ పబ్ నిర్వహకుడు అన్నారు.

బెంగళూరులో న్యూఇయర్ పార్టీలు బెంగళూరులో న్యూఇయర్ పార్టీలకు హాజరుకావడానికి బెంగళూరు ప్రజలతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరౌతారు. క్రిస్మస్, న్యూఇయర్ పార్టీలు నిర్వహిస్తున్న నిర్వహకులు ఇప్పటికే ప్యాకేజీల రూపంలో టిక్కెట్లు విక్రయించడం మొదలుపెట్టారు.

డెడ్ లైన్ పెట్టిన సిటీ పోలీసులు చాలా మంది ఆన్ లైన్ లో వారి ఈవెంట్ వివరాలు పొందుపరిచి వ్యాపారం మొదలుపెట్టేశారు. న్యూఇయర్ సందర్భంగా అర్ధరాత్రి 1 గంట తరువత ఎలాంటి పార్టీలకు అనుమతి లేదని బెంగళూరు సిటీ పోలీసులు తేల్చి చెప్పారు. బెంగళూరు సిటీలోలోని ఎంజీరోడ్డు, బ్రిగేడ్ రోడ్డులో అదనపు పోలీసు బలగాలతో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## అక్షరాస్యత రేట్లను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యలు తెలుపండి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** గౌరవ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్, కాకినాడ వారు పార్లమెంట్ నందు దేశంలోని గ్రామీణ కుటుంబాలలో డిజిటల్ అక్షరాస్యతను మెరుగుపరచడం కోసం ప్రవేశపెట్టిన ప్రధాన్ మంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ పథకం యొక్క ఫీచర్ల వివరాలు, రాష్ట్రముల వారీగా, స్త్రీ మరియు పురుషులవారీగా పథకం కింద సాధించిన పురోగతి వివరాలు తెలుపమని, దేశంలో డిజిటల్ అక్షరాస్యత రేట్లను మెరుగుపరచడానికి ప్రభుత్వం చేపడుతున్న ఇతర చర్యల వివరాలు తెలుపమని అడిగిన ప్రశ్నకు ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గౌరవ మంత్రివర్యులు అశ్వని వైష్ణవ్ సమాధానమిస్తూ ఈ పథకం క్రింద గ్రామీణ పౌరులలో డిజిటల్ అక్షరాస్యత పెంచి, లబ్దిదారులకు డిజిటల్ పరికరాల పరిచయం చేయడం, డిజిటల్ పరికరాలను నిర్వహించడం, ఇంటర్నెట్‌ను పరిచయం చేయడం మరియు డిజిటల్ నగదు రహిత లావాదేవీలను చేపట్టడానికి ఆర్థిక సాధనాలను ఉపయోగించడం వంటి 5 అంశాలతో కూడిన 20 గంటల శిక్షణను అందిస్తున్నారని, ది.15-12-2022 నాటికి, దాదాపు 6.62 కోట్ల మంది అభ్యర్థులు శిక్షణ కోసం నమోదు చేసుకున్నారని మరియు 5.68 కోట్ల మంది శిక్షణ పొందియున్నారని, వారిలో 4.22 కోట్ల మంది అభ్యర్థులు PMGDISHA పథకం కింద ధృవీకరించబడ్డారని మరియు శిక్షణ పొందిన దాదాపు 50% మంది PMGDISHA తమకు మెరుగైన ఉద్యోగం పొందడానికి సహాయపడిందని పేర్కొన్నారని, కోవిడ్ 19 వల్ల గ్రామీణ భారతదేశంలో కూడా అపూర్వమైన అనిశ్చితి పరిస్థితిని నెలకొల్పిందని. పూర్తి లాక్‌డౌన్ సమయంలో కూడా డిజిటల్ కార్యక్రమాల చాలా పనులు జరిగాయని సదరు మంత్రివర్యులు తెలియజేసినారు.

## నవరస నటనా సార్వభౌమ కైకాల సత్యనారాయణ మరణం



కైకాల సత్యనారాయణ తెలుగు సినీ నటులు , నిర్మాత, భారత పార్లమెంటు సభ్యులు . గత 60 సంవత్సరాలుగా తెలుగు సినిమారంగంలో ఉన్న ఆయన 777 సినిమాల్లో నటించారు . ఒక నటుడిగా ఈయన పౌరాణిక, సాంఘిక, చారిత్రక, జానపద పాత్రలు చేసారు . హాస్య, ప్రతినాయక, నాయక, భూమికలెన్నిటినో పోషించారు . తాను పోషించిన వైవిధ్యమైన పాత్రలకు గుర్తుగా నవరస నటనా సార్వభౌమ అనే బిరుదు పొందారు . తెలుగు సినీ పరిశ్రమలో ఎస్. వి. రంగారావు తర్వాత అలాంటి వైవిధ్య భరితమైన పాత్రలు పోషించిన వారిలో ఈయన ఒకరు. 1959 లో సిపాయి కూతురు అనే చిత్రంతో ఈయన సినీ రంగప్రవేశం చేశారు . తర్వాత ఎక్కువగా ప్రతినాయక పాత్రలు పోషించారు .

సత్యనారాయణ కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం కౌతరం గ్రామంలో, కైకాల లక్ష్మీనారాయణకు 1935 జూలై 25 న జన్మించారు . ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యను గుడివాడ, విజయవాడ లలో పూర్తిచేసి, గుడివాడ కళాశాల నుండి పట్టభద్రులయ్యారు . వీరికి 1960 ఏప్రిల్ 10 న నాగేశ్వరమ్మతో వివాహమైంది. ఈ దంపతులకు ఇద్దరు కూతుళ్ళు, ఇద్దరు కొడుకులు. తన గంభీరమైన కాయంతో, కంచు కంఠంతో, సినిమాలలో వేషాల కోసం సత్యనారాయణ మద్రాసు వెళ్ళారు . అతన్ని మొదట గుర్తించింది డి.యల్.నారాయణ. 1959లో నారాయణ సిపాయి కూతురు అనే సినిమాలో సత్యనారాయణకు ఒక పాత్ర ఇచ్చాడు. దానికి దర్శకుడు చంగయ్య. ఆ సినిమా బాక్సు ఆఫీసు దగ్గర బోల్తాపడినా సత్యనారాయణ ప్రతిభను గుర్తించారు. అలా గుర్తించడానికి ఆసక్తి గల కారణం, అతను రూపు రేఖలు యన్.టి.ఆర్‌ను పోలి ఉండటమే. ఎన్.టి.ఆర్ కు ఒక మంచి నకలు దొరికినట్లు అయింది. అప్పుడే యన్.టి.ఆర్ కూడా ఇతన్ని గమనించారు. 1960లో యన్.టి.ఆర్ తన సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణిలో ఈయనకు ఒక పాత్రనిచ్చారు. ఈ సినిమాకి దర్శకత్వం వహించినవారు యస్.డి.లాల్. ఈ సినిమాలో సత్యనారాయణ యువరాజు పాత్ర వేసారు .

సత్యనారాయణను ప్రతినాయకుడుగా రాని స్తారని కనిపెట్టినది బి.విఠలాచార్య. ఈ నిర్ణయం సత్యనారాయణ సినిమా జీవితాన్నే మార్చే సింది. విఠలాచార్య సత్యనారాయణ చేత ప్రతి నాయకుడుగా కనకదుర్గ పూజా మహిమలో వేయించారు . ఆ పాత్రలో సత్యనారాయణ సరిగ్గా ఇమడటంతో, తర్వాతి సినిమాల్లో ఈయన ప్రతినాయకుడుగా స్థిరపడి పోయారు.

ప్రతినాయకుడిగా తన యాత్ర కొనసాగి స్తూనే, సత్యనారాయణ సహాయ పాత్రలు కూడా వేసారు. ఇది ఆయనను సంపూర్ణ నటుడిని చేసింది. తెలుగు చిత్ర పరిశ్రమకు సత్యనారాయణ రూపంలో విలక్షణ నటుడు దొరికినట్లయింది. ఈయన యమగోల, యమ లీల చిత్రాల్లో యముడిగా వేసి అలరించాడు. ఎస్.వి.రంగారావు ధరించిన పాత్రలను చాలావరకు సత్యనారాయణ పోషించారు. పౌరాణికాల్లో రావణుడు, దుర్యోధనుడు, యముడు, ఘటోత్కచుడు వంటివి.

సత్యనారాయణ రమా ఫిల్మ్ ప్రొడక్షన్ అనే సంస్థను స్థాపించి ఇద్దరు దొంగలు, కొదమ సింహం, బంగారు కుటుంబం, ముద్దుల మొగుడు సినిమాలు నిర్మించారు .

1996లో వీరు రాజకీయాల్లోకి వచ్చి, మచిలీపట్నం నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి 11వ లోక్‌సభకు ఎన్నికయ్యారు . వీరికి నటశేఖర బిరుదు ను అనంతపురంలో ఒక ప్రభుత్వేతర సంస్థ అందించింది . నటశేఖర బిరుదును గుడివాడ పురపాలక సంఘ వేదికపై ఇచ్చారు. కళా ప్రపూర్ణ ను కావలి సాంస్కృతిక సంఘం వారు ఇచ్చారు. నవరస నటనా సార్వభౌమ బిరుదును ఒక సాంస్కృతిక సంఘం అనేకమంది పెద్దమనుషులు, పురజనుల మధ్య ఇచ్చింది. వీరు ఇప్పటిదాకా 777 సినిమాలలో నటించారు. వీటిలో 28 పౌరాణిక చిత్రాలు, 51 జానపద చిత్రాలు, 9 చారిత్రక చిత్రాలు ఉన్నాయి.

సత్యనారాయణ 200 మంది దర్శకులతో పనిచేసారు. ఈయన నటించిన 223 సినిమాలు 100 రోజులు ఆడాయి

59 సినిమాలు అర్థశతదినోత్సవాలు జరుపుకున్నాయి. 10 సినిమాలు శతదినోత్సవాలు జరుపుకున్నాయి. 10 సినిమాలు ఒక సంవత్సరం లేదా అంతకన్నా ఎక్కువ ఆడినవి. కైకాల మరణం తో తెలుగు సినీ లోకం ఒక మంచి నటుడ్ని కోల్పోయింది.

డా జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

## ప్లాటినమ్ డేస్ ఆఫ్ లవ్ (పీఓడీఎల్) నుంచి అత్యద్భుతమైన బ్యాండ్స్‌ను ఎంచుకోండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అపురూపమైనది ప్రేమ. ప్రతిరోజూ ఒకరిపై ఒకరు ఆ ప్రేమను వ్యక్తీకరిస్తూ లక్షలాది అంశాలను చేసేలా స్ఫూర్తినందించేది ఆ ప్రేమ. కపుల్స్ ప్రేమకు కట్టుబడిన వేళ, వారు ఒకరికొకరు అత్యంత ఆప్తమిత్రులు, సలహాదారులు, భాగస్వాములుగా ఉంటారు. తాము పంచుకునే అరుదైన ప్రేమలో ఎల్లప్పుడూ అవసరమైన శక్తినీ పొందుతారు. మీ భాగస్వామి కోసం ఉత్సాహం కలిగించడం, అభిమాన కళాకారుడి పాటలను వినడం, అతి పెద్ద సవాళ్లను జంటగా ఎదుర్కోవడం లేదా చిలిపి సంఘటనల పట్ల ఒకరినొకరు నవ్వుకోవడం, ప్రేమకు సంబంధించి ఈ అతి సూక్ష్మ అంశాలు కూడా బలమైన బంధానికి పునాదిగా నిలుస్తాయి. అత్యంత అరుదైన ప్రేమను వేడుక చేసుకోవడానికి అత్యంత అరుదైన లోహం అర్హమైనది. ఆ అరుదైన లోహం ప్లాటినమ్.

స్వచ్ఛమైన 95% ప్లాటినమ్‌తో తీర్చిదిద్దబడిన ప్లాటినమ్ లవ్ బ్యాండ్స్ అరుదైన ప్రేమకు ప్రతీకలు. ఖగోళ మూలాలు కలిగిన లోహం ప్లాటినమ్. దీని ఆకృతి, మెరుపు కలకాలం నిలిచి ఉంటుంది. అత్యద్భుతమైన ఈ శ్వేత లోహం, సమానత్వం, స్నేహం వంటి లక్షణాల ద్వారా నిర్వచించబడిన ఆధునిక మరియు ప్రగతిశీల విలువ వ్యవస్థను కూడా సూచిస్తుంది. అందువల్ల ప్లాటినమ్‌ను లవ్ మెటల్‌గా చెబుతుంటారు. ఇది జంటల మధ్య అరుదైన ప్రేమను నిర్వచించడంతో పాటుగా , జంటల మధ్య భావోద్వేగ ప్రయాణంలో అరుదైన మైలురాళ్లకు ప్రతీకగానూ నిలుస్తుంది. బంగారం కంటే 30 రెట్లు అరుదైన లోహం ప్లాటినమ్, ప్రకృతిలో అత్యంత ధృడమైన లోహం. సహజసిద్ధమైన సాంద్రత, శక్తి దీని సొంతం. జెమ్‌స్టోన్స్‌ను సురక్షితంగా పట్టుకుని ఉంటుంది ఇది. తద్వారా జంటలు పంచుకునే బంధమూ ప్రదర్శిస్తుంది.

ఈ లోహం యొక్క ఈ అతి సూక్ష్మ అంశాలే ప్లాటినమ్ లవ్ బ్యాండ్స్‌ను అసాధారణ ప్రేమకు ప్రతీకగా నిలిపాయి.

ఈ సీజన్‌లో , పీజీఐ ఇండియా అందిస్తున్న ప్లాటినమ్ డేస్ ఆఫ్ లవ్, ప్రత్యేకంగా తీర్చిదిద్దిన, ఎంపిక చేసిన ప్లాటినమ్ లవ్ బ్యాండ్స్‌ను అందిస్తుంది. విస్తృత శ్రేణిలోని కాంప్లిమెంటరీ డిజైన్ల నుంచి ఎంచుకునే అవకాశం ఉండటం చేత ఈ వినూత్నమైన పీస్‌లతో అత్యంత అరుదైన ప్రేమను వేడుక చేయవచ్చు

ప్లాటినమ్ డేస్ ఆఫ్ లవ్ యొక్క ప్లాటినమ్ లవ్ బ్యాండ్స్ యొక్క ప్రత్యేకమైన డిజైన్లు :

షడ్భుజి ఆకృతిలోని (హెక్సాగాన్ )లోని మోటిఫ్స్ తో రూపొందించబడిన ఈ లవ్‌బ్యాండ్స్ మీరు ఎల్లప్పుడూ ఒకరికొకరు మద్దతును అందించుకుంటూ ఎలా ముందుకు సాగుతున్నారో వెల్లడిస్తాయి.

## రాజస్థాన్‌లో బీజేపీ 'జన్ ఆక్రోశ్' యాత్ర రద్దు




చైనా, జపాన్ సహా పలు దేశాల్లో కరోనా వైరస్ మళ్లీ విజృంభిస్తుండడంతో భారత్ ఇప్పటికే అప్రమత్తమైంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్ష జరిపారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు సూచించారు.

ఇక తాజా పరిస్థితుల నేపథ్యంలో బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది రాజస్థాన్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రారంభించిన 'జన్ ఆక్రోశ్' యాత్రను రద్దు చేసుకుంటున్నట్టు ప్రకటించింది. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ మాట్లాడుతూ.. కరోనా కేసులు పెరుగుతుండడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. తమ తొలి ప్రాధాన్యం ప్రజలేనని, తర్వాతే రాజకీయాలని పేర్కొన్నారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న 'భారత్ జోడో' యాత్రపై అరుణ్ సింగ్ విమర్శలు చేశారు. రాహుల్ యాత్రను మార్నింగ్, ఈవినింగ్ వాక్‌గా ఎద్దేవా చేశారు. రాజకీయాల కోసం ప్రజల జీవితాలతో కాంగ్రెస్ ఆడుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తన చిల్లర రాజకీయాల కోసం ప్రజల ఆరోగ్యంతో ఆడుకోవద్దని సూచించారు. కాగా, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ఈ నెల 4న రాజస్థాన్‌లో అడుగుపెట్టింది. అంతకంటే ముందే అంటే ఈ నెల 1న బీజేపీ జన్ ఆక్రోశ్ యాత్రను మొదలుపెట్టి కొనసాగిస్తోంది.

# గుజరాత్‌లో భారీ కృష్ణుడి విగ్రహం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

అహమ్మదాబాద్ డిసెంబర్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్)బీసంస్కృతి.. సంప్రదాయాలకు భారత్ కేరాఫ్ గా నిలుస్తోంది. విదేశీయులు సైతం మన సంప్రదాయాలకు ముగ్ధులై మనల్ని ఫాలో అయ్యేందుకు ఇష్టపడుతుంటారు. ముఖ్యంగా భారత్ కు వచ్చే పర్యాటకులకు మనదేశంలోని ఆధ్యాత్మిక ఆలయాలు.. ఇతర ప్రాంతాలను చూసేందుకు మక్కువ చూపుతుంటారని అందరికీ తెల్సిందే..!కేంద్రం.. ఆయా రాష్ట్రాలు సైతం ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. ఇందులో భాగంగానే ఆలయాలు.. విగ్రహాలను సైతం ఇటీవలి కాలంలో ప్రభుత్వాలు ముందుండి పనులు చేస్తున్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం అయోధ్య రామమందిరం నిర్మాణానికి తన వంతు సహకారం అందించింది.తాజాగా గుజరాత్ ప్రభుత్వం ప్రపంచంలోనే ఎత్తైన కృష్ణుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించింది. ద్వారకా జిల్లాలోని దేవభూమి ద్వారకా కారిడార్ ప్రాంతంలో భారీ కృష్ణుడి విగ్రహం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హృషికేష్ పటేల్ తెలిపారు.ప్రపంచంలోనే ఎత్తైన కృష్ణుడి విగ్రహానికి సంబంధించిన మొదటి దశ పనులు 2023 సెప్టెంబర్లో ప్రారంభించాలని క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి హృషికేష్ పటేల్ వివరించారు. దేవభూమి ద్వారకా కారిడార్లో ద్వారకాధీష్ ఆలయంలో త్రీడీ ఇమ్మర్సివ్ ఎక్స్పీరియన్స్ జోన్.. శ్రీమద్ భగవద్గీత అనుభవ క్షేత్రాన్ని సైతం అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.గుజరాత్ లోని పలు ఆధ్యాత్మిక కేంద్రాలకు దేవ భూమి ద్వారకా కారిడార్ను నిలయంగా మార్చడం ద్వారా పశ్చిమ భారతదేశంలోనే ఈ క్షేత్రం అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా మారే అవకాశం ఉందన్నారు. వచ్చే ఏడాది సెప్టెంబర్ అతిపెద్ద కృష్ణుడి విగ్రహానికి సంబంధించిన పనులు చేపడుతామన్నారు.ఈ ప్రాజెక్టు మొదటి దశలో పురాతన ద్వారక నగరానికి సంబంధించిన అవశేషాలను ప్రజలు తిలకించేలా గ్యాలరీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తుందని



ఆయన తెలిపారు.ఈ నేపథ్యంలో గుజరాత్ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

# నాగసుధీర్ జయంతి సందర్భంగా పుస్తక వితరణ



**బిక్కవోలు, (విశాఖ సమాచారమ్):** కొవ్వూరి వెంకటరెడ్డి మండల ప్రజా పరిషత్ ఫౌండేషన్ ప్లస్ స్కూల్ నందు కీర్తిశేషులు మేడపాటి నాగ సుధీర్ రెడ్డి 23వ జయంతి సందర్భంగా వారి తల్లిదండ్రులు మేడపాటి ఆనందరెడ్డి ఎంపీటీసీ, గంగాభవాని దంపతులు పుస్తకాలు, డైరీలు, పెన్సిల్ బాక్సు గుడ్ లక్ కిట్లు విద్యార్థులకు మండల వ్యవసాయ శాఖ చైర్మన్ నల్లమిల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మేడపాటి ఆనందరెడ్డి కుమారుడు నాగ సుధీర్ రెడ్డి 29/9/2017 న స్వర్గస్తుడు అయ్యాడని, చిన్న వయసులోనే కుమారుడు స్వర్గస్తుడవ్వడం తల్లిదండ్రులకు తీరని గుండె కోతని, కొడుకు స్వర్గస్తుడైన అతని ఆశయాలకు అనుగుణంగా చిరకాలం అమరుడై ఉండాలనే ఆశయంతో తండ్రి ఆనందరెడ్డి 23/12/2017 నుండి నాగ సుధీర్ జయంతి సందర్భంగా మహాసంకల్పానికి శ్రీకారం చుట్టి, ప్రతి విషయంలోనూ అతను కుటుంబానికి అండదండలుగా నిలబడే ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారాయణరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు చేతుల మీదగా బలభద్రపుర గ్రామంలో తాతానగరం ఎంపీపీ స్కూల్ నందు విద్యార్థులకు పుస్తక పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టారన్నారు. అప్పటినుండి ఈరోజు వరకు ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా స్కూల్ విద్యార్థులకు ఏమి అవసరమో అవి సమకూరుస్తున్నారు. మన జగనన్న సీఎం అయిన తర్వాత విద్యా కానుక పేరుతో స్కూల్ కిట్లు ఇవ్వడం మొదలుపెట్టారు, అప్పటినుండి ఆనంద రెడ్డి పుస్తకాలు ప్రభుత్వం ఇస్తుంది కాబట్టి పిల్లలకి ఇంకేమైనా అవసరం ఉండి ఉపయోగపడేది చెప్పమని స్కూలు ఉపాధ్యాయులకు చెప్పగా వారి సూచనల మేరకు స్కూలుకి, స్కూలు పిల్లలకు అవసరమైన సామాగ్రి చేకూరుస్తూ వచ్చారు. ఈ సంవత్సరం ఈరోజు పిల్లలకు అవసరమైన డైరీలు, పెన్సిల్ బాక్స్,లు గుడ్ లక్ కిట్లు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ఉన్నత ఆశయాలతో చేపట్టిన ఈ పని ఎటువంటి ఆటంకం లేకుండా నిరాటగంగా నిరంతరం కొనసాగాలని, కుమారుని కోల్పోయిన ఆ కుటుంబానికి దేవుడు అండగా ఉంటాడని పేద విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరేలా చేస్తున్న ఆనందరెడ్డి దంపతులకు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని దీవించారు.ఈ కార్యక్రమంలో బలభద్రపురం వైఎస్ఆర్సిపి నాయకులు, గ్రామ పెద్దలు, వాలంటీర్లు, స్కూలు ఉపాధ్యాయులు, స్కూల్ చైర్మన్లు, పిల్లల తల్లిదండ్రులు వాలంటీర్లు పాల్గొన్నారు.

# 4వ జోన్ లో బహిరంగ వేలం ప్రకటన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 4వ జోన్ కు సంబంధించిన దిగువ తెలుపబడిన దుకాణాలకు, కల్యాణ మండపాలకు క్యాంటీన్ కు తేదీ.05-01-2023న ఉదయం 11.00గంటలకు 4వ జోన్ కార్యాలయంలో బహిరంగ వేలం జరుపబడునని జోనల్ కమిషనర్ చక్రవర్తి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. 31వ వార్డులో టిఎస్ఆర్ వాణిజ్య సముదాయం(మొదటి అంతస్తు)లో 4(యస్.బి), 5, 6, 7, 10, 11, 14, 12(ఎస్.టి), 16(డబ్ల్యు.ఎం.), 17(జనరల్), కింద అంతస్తులో 16(పి.హెచ్), 45, 46, 47(జనరల్), వార్డు నెంబర్- 35లో స్ప్రింగ్ రోడ్డు వద్ద ఉన్న డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయం కింద అంతస్తులో 9 , 10 , 11, 12 (జనరల్), 15 (ఎస్.సి.), మొదటి అంతస్తులో 1( ఎస్.సి), 2(ఎస్.సి), 3 నుండి 7వరకు, 9 నుండి 14, 15(జనరల్), పూర్ణ మార్కెట్ మెయిన్ రోడ్ లో ఉన్న బుబాస్ ఫర్నిచర్ వాణిజ్య సముదాయం దుకాణం నెంబర్-2 (గ్రౌండ్ ఫ్లోర్), మొదటి అంతస్తు దుకాణం నెంబర్లు 5, 6(మూడు షాపులు కలిపి ఒకే షాపుగా) వేలం వేయబడును. వార్డు నెంబర్-31లో జగదాంబ వాణిజ్య సముదాయం నందు 1, 2, 3, 4, 5, 14, 13(ఎస్.టి), వార్డు నెంబర్-35లో ఓల్డ్ బస్టాండ్ పేజ్-2 దుకాణం నెంబర్లు 1 నుండి 6, 8, 10, 11,13, 14, 15(జనరల్), 7(ఎస్.సి), 9(ఎస్.టి), 12(ఎస్.సి), వార్డు నెంబర్-39లో లక్ష్మీ టాకీస్ దగ్గర పద్మ నగర్ వాణిజ్య సముదాయములో 6, 11, 12(జనరల్), 8(ఎస్.సి), 31వ వార్డులో జోన్-4 జివిఎంసి ఆఫీసు వద్ద సూర్యా భాగ్ వాణిజ్య సముదాయం నందు మొదటి అంతస్తు దుకాణం-9, వార్డు నెంబర్-37లోని రెల్లి వీధి వాణిజ్య సముదాయంలోని దుకాణం నెంబర్ 1, వార్డు నెంబర్- 28లో మీ-సేవ బిల్డింగ్(ఆర్ కె బీచ్) దుకాణం నెంబర్ 1, అంబేద్కర్ కళ్యాణ మండపం, వార్డు నెంబర్ - 39లో హెచ్ జి ఆంగ్లో ఇండియన్ కళ్యాణ మండపం, ఎవిఎన్ కాలేజ్ షాప్ రూములు, 1 నుండి 4 (స్థానిక ఎస్ఎల్ఎఫ్ గ్రూప్ వారు మాత్రమే బహిరంగ వేలంలో పాల్గొనవలెను. రామ కృష్ణ రైతు బజార్, రెల్లి వీధి షిప్ మార్కెట్ (రోడ్ సైడ్), ఎస్విపి పూర్ణా మార్కెట్, జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఉన్న క్యాంటీన్ కు బహిరంగ వేలంపాట నిర్వహించబడును.

కావున ఆసక్తి గల వ్యక్తులు సంస్థలు పైన తెలుపబడిన తేదీలలో 4వ జోనల్ కార్యాలయంలో జరుగు వేలంపాటలో పాల్గొన వలసినదిగా జోనల్ కమిషనర్ తెలియజేశారు. పూర్తి వివరాలు కొరకు 4వ జోన్ కార్యాలయపు పనివేళలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు పర్యవేక్షణ అధికారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

## వైసీపీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహణ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం లో వై సి పి పార్టీ జిల్లా స్థాయి సమావేశం శు క్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు, ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ బొత్స సత్యన్నారాయణ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర గార్ల సమక్షంలో జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్రాజు అధ్యక్షతన పార్వతీపురం లైన్స్ క్లబ్ కళ్యాణ మండపం వేదిక వద్ద సచివాలయంల కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులతో పాటు కలిసి జరుగురున్న విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లాలోని 4 నియోజకవర్గాల శాసనసభ్యులు కురుపాం ఎమ్మెల్యే మాజీ మంత్రి శ్రీమతి పాముల పుష్పశ్రీవాణి, పాలకొండ ఎమ్మెల్యే శ్రీమతి విస్వాశరాయి కళావతి, పార్వతీపురం స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు, ఇతల ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పెద్దలు, నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తమ ఉత్తమమైన గురుగ్రామ్ చాప్టర్ లో భిన్నత్వం, సమీకృతలను ఎఫ్ డీసీఐ మద్దతుతో సంబరం చేస్తున్న బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్ వేర్ ఫ్యాషన్ టూర్ 2022

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాచే మద్దతు చేయబడుతున్న బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్ వేర్ ఫ్యాషన్ టూర్ 16వ ఎడిషన్, డిసెంబర్ , 2022న గురుగ్రామ్ లో లైబ్రరీ గ్రౌండ్, జింఖానా క్లబ్ లో వినూత్నమైన, గొప్ప అనుభవాన్ని తెచ్చింది. సెలబ్రిటీ డిజైనర్ కూనల్ రావల్ 'ప్రైడ్ ఇన్ సెలబ్రేటింగ్ డైవర్సిటీ బై డిఫైయింగ్ లేబుల్స్' ను సమర్పించారు, స్వతంత్ర వ్యక్తిగత శక్తి ద్వారా ప్రేరేపించబడిన కలక్షన్ ఇది, భారతదేశంలో అత్యంత ట్రెండింగ్ బహుముఖ నైపుణ్యాలు కలిగిన సంగీత కళాకారులలో ఒకరైన హార్డీ సంధు ద్వారా ఉత్సాహవంతమైన కూర్పులో విలక్షణమైన సంగీతం తరహాలో కథలు చెప్పడం ద్వారా సమర్పించబడింది. నటుడు వికీ కౌశల్ ప్రధాన ఆకర్షణగా సంబరానికి ఆనందకరమైన ముగింపు ఇచ్చారు. తన ఉత్సాహవంతమైన మరియు మంచి రూపంతో వైభవోపేతమైన అనుభవం కలిగించారు.

ఆధునిక భారతదేశపు ఫ్యాషన్ మన వ్యక్తిత్వాన్ని గర్వంగా ధరించే సిద్ధాంతాన్ని సంబరం చేసే సమీకృత అభివ్యక్తీకరణలను తీసుకురావడంలో డిజైనర్ కూనల్ రావల్ పేరు పొందారు. బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్ వేర్ ఫ్యాషన్ టూర్ గురుగ్రామ్ చాప్టర్ కోసం, వ్యక్తులు అందరి విలక్షణతలో ఆయన నమ్మకం ఆయన ప్రస్ఫుటమైన డిజైన్స్ లో మరియు ఉగ్రాతలూగించిన ఫ్యాషన్ షోను సమర్పించడానికి హార్డీ సంధూతో కలిసి ఆయన సహకార ఎంపికలో ప్రతిబింబించింది. భిన్నత్వం యొక్క స్ఫూర్తి కూనల్ రావల్ కళాత్మకమైన సమూహంలో ప్రత్యేకమైన అభిరుచితో ర్యాంప్ పై నడిచిన వివిధ సమాజాలకు ప్రాతినిధ్యంవహించిన మోడల్స్ మరియు ప్రభావితదారులు యొక్క భిన్నమైన ఎంపిక ద్వారా మరింతగా గుర్తించబడింది, షోను నిజంగా సమీకృత సమర్పణను చేసింది.

# ఉక్రెయిన్‌తో యుద్ధంపై రష్యా అధినేత సంచలన ప్రకటన!

ఉక్రెయిన్ పైకి రష్యా దండెత్తి పది నెలలు పూర్తవుతున్నాయి. రష్యా వ్యతిరేక శక్తులకు ఉక్రెయిన్ దగ్గరవుతుందనే కారణాలను సాకుగా చూపి రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్ పైకి ఈ ఏడాది ఫిబ్రవరిలో యుద్ధానికి పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.

మొదట్లో ఉక్రెయిన్ ను అతి సులువుగా జయించేలా కనిపించిన రష్యాకు ఆ తర్వాత పరిణామాలు ఎదురుతన్నాయి. ఈ పది నెలల కాలంలో జరిగిన యుద్ధంలో ఏకంగా లక్షకుపైగా రష్యా సైనికులు బలయ్యారు. ఉక్రెయిన్ తో పోలిస్తే రష్యాకు జరిగిన నష్టం కూడా తక్కువ కాదు.మరోవైపు అమెరికా బ్రిటన్ కెనడా జర్మనీ ఫ్రాన్స్ వంటి దేశాల మద్దతు కూడా ఉక్రెయిన్ కే లభిస్తోంది. ఆయా దేశాలు అందిస్తున్న ఆర్థిక సాయం ఆయుధాలతో ఉక్రెయిన్ రష్యాకు తలొగ్గడం లేదు. ఉక్రెయిన్ పై యుద్ధం చేస్తున్నందుకు ఆయా దేశాలు రష్యాపై తీవ్ర ఆర్థిక ఆంక్షలు విధించాయి. పాశ్చాత్య దేశాలు అందించిన ఆర్థిక సాయం ఆయుధాలతో ఉక్రెయిన్ గట్టి పోరాటమే చేస్తోంది. ఈ క్రమంలో రష్యా మొదట్లో తమ నుంచి స్వాధీనం చేసుకున్న ప్రాంతాలను కూడా తిరిగి చేజిక్కుంచుకుంటోంది.ఈ నేపథ్యంలో ఉక్రెయిన్పై యుద్ధాన్ని వేగంగా ముగించాలనుకుంటున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. రష్యా రాజధాని మాస్కోలో మీడియాతో మాట్లాడుతూ పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ యుద్ధాన్ని ముగించడమే తమ లక్ష్యమని ప్రకటించారు. తాము ఇందుకోసం కష్టపడుతున్నామని తెలిపారు. యుద్ధం ముగింపు దశకు వచ్చిందని నిర్ధారించుకోవడానికి ప్రయత్నిస్తున్నామని పుతిన్ వెల్లడించారు. దీనిని త్వరలోనే మెరుగ్గా ముగిస్తామని చెప్పారు. ప్రతి సంక్షోభం ఏదో రకంగానో చర్చలతోనే ముగుసుందని పుతిన్ చెప్పడం విశేషం.


ఉక్రెయిన్కు పేట్రియాట్ క్షిపణి వ్యవస్థలను అమెరికా సమకూర్చడంతోపాటు 1.8 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను ఉక్రెయిన్ కు అందించడానికి ముందుకొచ్చింది.

విదేశీ పర్యటనలో భాగంగా తొలిసారి అమెరికా వెళ్లిన జెలెన్స్కీకి అక్కడ అపూర్వ స్వాగతం లభించింది. ఆయన అమెరికాకు వెళ్లడానికి కొన్ని గంటల ముందే దాదాపు 1.8 బిలియన్ డాలర్ల విలువైన సైనిక ఉత్పత్తులను ఉక్రెయిన్కు అందించేందుకు అమెరికా సంసిద్ధత వ్యక్తం చేసింది. అంతేకాకుండా క్షిపణి దాడులను సైతం తట్టుకునేందుకు




వీలుగా పేట్రియాట్ క్షిపణి రక్షణ వ్యవస్థలు అందిస్తామని స్పష్టం చేసింది. ఉక్రెయిన్కు అన్ని విధాలా అండగా ఉంటామని అమెరికా భరోసా ఇచ్చింది.ఓవైపు అమెరికా ఆయుధ సాయం మరోవైపు కఠిన శీతాకాల పరిస్థితులతో యుద్ధాన్ని ముగించడమే శ్రేయస్కరమని పుతిన్ భావిస్తున్నట్టు చర్చ జరుగుతోంది. కఠినమైన చలిని తట్టుకుని యుద్ధం చేసే పరిస్థితిలో రష్యన్ సైనికులు లేరని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో యుద్ధాన్ని విరమిస్తామని పుతిన్ ప్రకటించారని సమాచారం.

## ఉద్యోగాలు ఇవ్వాలని మంత్రికి వినతి పత్రం అందజేత



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** విద్యాశాఖ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ ని కలిసి మన సమస్య పరిష్కారం గురించి ప్రస్తావించగా..... మీ నియామక ప్రక్రియ జరుగుతుంది. జిల్లాల వారీగా సంఖ్యా పరమైన వ్యత్యాసాలు ఉన్నాయి. వాటి విషయమై కసరత్తు జరుగుతోంది.వెయిట్ చేయమన్నారు. ఈ సందర్భంగా రమేష్, దాము, చంద్రమోహన్, రామచంద్రరావు, తమ్మినా యుడు, నాగభూషణం టీవీగారు, పరిశినాయుడు, అప్పలనాయుడు, రమణగారు హాజరుఅయ్యారు.

# ఇవి తింటేే.. కిడ్నీలు హెల్తీగా ఉంటాయి..!



మన శరీరంలో కిడ్నీలు చాలా ముఖ్యమైన అవయవాలు. కిడ్నీలు రక్తాన్ని వడపోసి, దానిలోని వ్యర్థాలను వేరుచేసి, వాటిని యూరిన్ ద్వారా బయటకు పంపిస్తేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. లేకపోతే.. మన శరీరం డస్ట్ బిన్‌లా తయారవుతుంది. కిడ్నీలు సరిగ్గా పని చేస్తేనే.. ఇతర అవయవాలు బాగా పనిచేస్తాయి. లేకపోతే అవయవాలు పని చేయడం మానేసి ప్రాణాలకే ప్రమాదం. కిడ్నీల సమస్యను ముందుగానే కనిపెట్టడం కాస్త కష్టమే. చాలా సందర్భాల్లో సమస్య తీవ్రంగా అయ్యే వరకూ ఏ లక్షణాలూ కనిపించవు. కిడ్నీ సమస్యల కారణంగా.. సాధారణంగా బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, చీలమండలు వాపు, పాదాల వాపు , చేతుల వాపు, అలసట, మూత్రంలో రక్తం, మూత్రవిసర్జనలో ఇబ్బంది, కండరాల తిమ్మిరి, చర్మంపై దురద వంటివి ఇబ్బంది పెడతాయి. కిడ్నీ సమస్యలు ఉన్నవారు తమ ఆహార విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలి. ఆహారం, పానీయాల విషయంలో కొన్ని మార్పులు చేస్తే.. మూత్రపిండాల సమస్య నుంచి త్వరగా బయటపడవచ్చని నిపుణులు చెబుతున్నారు. కొన్ని ఆహార పదార్థాలు కిడ్నీలను క్లీన్ చేసి, తిరిగి ఆరోగ్యంగా మారుస్తాయని అంటున్నారు. కిడ్నీ పేషెంట్స్ వారి డైట్‌లో ఏ ఆహారం తీసుకోవాలి.

**ఉల్లిపాయ** : కిడ్నీ సమస్య ఉన్నవారు సోడియం తక్కువగా ఉండే ఉల్లిపాయను వారి డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. వారి వంటల్లో ఉప్పు స్కిప్ చేసి, దానికి బదులుగా ఉల్లిపాయలు వాడితే మంచిది. కిడ్నీ పేషెంట్స్ ఉప్పుకు దూరంగా ఉంటేనే మంచిది. ఉల్లిపాయలు బీపీని తగ్గిస్తాయి. మూత్ర పిండాలను ఆరోగ్యంగా ఉంచుతాయి.

**వెల్లుల్లి**.. కిడ్నీ రోగులు వంటల్లో ఉప్పుకు బదులుగా వెల్లుల్లిని ఉపయోగిస్తే మంచిది. వెల్లుల్లి ఆహారం టేస్ట్‌ను పెంచడమే కాదు.. మీ శరీరానికి ఎన్నో పోషకాలను అందిస్తుంది. వెల్లుల్లిలో సోడియం, పొటాషియం, పాస్పరస్ మోతాదు తక్కువగా ఉంటుంది, దీని వల్ల కిడ్నీ పెషేంట్లకు వెల్లుల్లి చాలా వరకు మేలు చేస్తుంది. వెల్లుల్లి రక్తాన్ని శుద్ధి చేస్తాయి. కిడ్నీల నుంచి అనవసర వ్యర్థాలు బయటకు వెళ్లేలా వెల్లులి తోడ్పడుతుంది. దీన్ని పచ్చిగా లేదంటే వంటల్లో వేసుకుని తిన్నా మంచిది. వెల్లుల్లిలో మాంగనీస్, విటమిన్ సి మరియు విటమిన్ బీ6 పుష్కలంగా ఉంటాయి ఇవి కిడ్నీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

**కాలీఫ్లవర్** : కిడ్నీ పేషెంట్స్‌కు కాలీఫ్లవర్ సూపర్ ఫుడ్‌లా పని చేస్తుంది. ఫ్యాట్ ఇన్‌ఫ్లమేషన్, ఆక్సీకరణ తగ్గించి కిడ్నీలు ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. శరీరంలో సోడియం, పొటాషియం అధిక మొత్తంలో ఉంటే.. కిడ్నీలలో ఎక్కువగా నీరు చేరి వాటి పనితీరును ప్రభావితం చేస్తుంది. కాలీఫ్లవర్‌లో సోడియం, పొటాషియం తక్కువగా ఉంటుంది, ఇది మీ శరీరంలో నీటి స్థాయిలను నిర్వహించడంలో సహాయ పడుతుంది. కాలీఫ్లవర్‌లో తక్కువ ప్రొటీన్లు, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. తద్వారా శరీరంలో టాక్సిన్స్ క్లీన్ చేసి కిడ్నీలపై భారం పడకుండా చేస్తుంది. విటమిన్ సి, ఫోలేట్‌లు పష్కలంగా ఉంటాయి.. ఇవి మీ శరీరం టాక్సిన్స్‌తో పోరాడటానికి సహాయపడుతుంది.

**స్ట్రాబెర్రీలు** : స్ట్రాబెర్రీస్‌లో ఫైబర్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. స్ట్రాబెర్రీస్‌లో ఉండే మాంగనీస్, పొటాషియం కిడ్నీలు మెరుగ్గా పని చేసేందుకు సహాయపడతాయి.

**ఓట్స్**.. ఓట్స్‌లో కూడా పీచు పదార్థాలు ఎక్కువ. ఇందులో 'బీటా గ్లూకాన్' అనే నీటిలో కరిగే ఫైబర్ ఉంటుంది. ఓట్స్ వల్ల కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే ముప్పు తగ్గుతుంది. ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్‌గా వీటిని తీసుకోవడం చాలా మంచిది.

**రెడ్ క్యాప్సికమ్** : రెడ్ క్యాప్సికమ్ కిడ్నీ పేషెంట్‌కు సూపర్ ఫుడ్‌లా పని చేస్తుంది. రెడ్ క్యాప్సికమ్‌లో పొటాషియం తక్కువగా ఉంటుంది. ఇది కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచడానికి తోడ్పడుతుంది. రెడ్ క్యాప్సికమ్‌లో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బీ 6 ఫోలిక్ యాసిడ్, ఫైబర్ ఉంటాయి. ఇవి కిడ్నీ పని తీరును మెరుగుపరుస్తాయి.

**యాపిల్**.. యాపిర్ ప్రతిరోజూ తింటే.. ఆరోగ్య సమస్యలు రావని నిపుణులు చెబుతారు. యాపిల్ తినడం వల్ల కిడ్నీ సంబంధిత సమస్యలకు దూరంగా ఉండొచ్చు. యాపిల్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. గుండె జబ్బు, కొలెస్ట్రాల్ స్థాయి తగ్గడానికి, డయాబెటిస్ కంట్రోల్‌లో ఉండటానికి ఇవి ఉపకరిస్తాయి. డయాబెటిస్ వల్ల కిడ్నీలకు ముప్పు ఎక్కువ. కాబట్టి ఆపిల్ తినడం వల్ల కిడ్నీ సమస్యలను తగ్గించుకోవచ్చు. ఆపిల్స్‌లో పొటాషియం, ఫాస్పరస్, సోడియం తక్కువగా ఉంటాయి. ఇవి కిడ్నీ పేషెంట్స్‌కు మంచి ఆప్షన్. కిడ్నీ సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం పొందాలంటే ఆపిల్ తినాలి.

**ఈ జాగ్రత్తలు తీసుకోండి..**

ఫ్యాట్స్, చక్కెర, మాంసం తక్కువగా తీసుకోండి. ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తినాలి. వెన్న తీసిన పాలు, పాల పదార్థాలు తీసుకోవచ్చు. కూల్‌డ్రింక్స్, జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండండి. నీరు ఎక్కువగా తీసుకోండి.

స్మోకింగ్ అలవాటు ఉంటే వెంటనే మానెయ్యాలి. స్మోకింగ్ కారణంగా కిడ్నీలకు రక్త సరఫరా తగ్గుతుంది. దీంతో కిడ్నీ పనితీరు తగ్గిపోతుంది.

పెయిన్ కిల్లర్స్ వీలైనంతవరకు తక్కువగా తీసుకోండి. వీటిని డాక్టర్ సలహా లేకుండా తీసుకోవద్దు. కొన్నిరకాల క్యాన్సర్ మందులు, యాంటీబయోటిక్ మందులు కూడా కిడ్నీలను దెబ్బతీయొచ్చు. వీటి విషయంలో జాగ్రత్త అవసరం.

రోజుకు 7-8 గంటల సేపు నిద్ర పోవటమూ ముఖ్యమే. తగినంత నిద్ర లేకపోతే డయాబెటిస్, హైపర్‌టెన్షన్ నియంత్రణలో ఉండవు. ఇవి కిడ్నీల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి.

ఒత్తిడితో కారణంగానూ కిడ్నీల సమస్య ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటి వాటితో మానసిక ఒత్తిడిని తగ్గించుకోవటం మంచిది.

# వేరుశెనగ, మకానా - బరువు తగ్గడానికి వీటిలో ఏది మంచిది?



బరువు తగ్గేందుకు ఎన్నో కార్యక్రమాలు ప్లాన్ చేస్తున్నాం. ఆ ప్రణాళికలు సఫలం కావాలంటే మనం తినే చిరుతిళ్లపై శ్రద్ధ పెట్టాలి. ప్రొటీన్లు, ఫైబర్ మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉన్న స్నాక్స్ తినేటప్పుడు, అవి మనకు భోజనాల మధ్య ఆకలి వేయకుండా చేస్తాయి మరియు అనారోగ్యకరమైన స్నాక్స్ తినకుండా నిరోధిస్తాయి.

బరువు తగ్గడానికి వేరుశెనగ మరియు మకానా స్నాక్స్‌గా తీసుకోవచ్చు. ఈ రెండూ అధిక పోషకాలను కలిగి ఉంటాయి. ఇది మన కడుపుని నింపగలదు. అదే సమయంలో అవి మనకు శక్తిని ఇవ్వగలవు. అయితే ఈ రెండింటిలో ఎంపిక చేసుకోవడం కాస్త కష్టమే.

**బరువు తగ్గడానికి వేరుశెనగ:** సాధారణంగా అన్ని విత్తనాలు మన ఆకలిని తీర్చగల ఆరోగ్యకరమైన స్నాక్స్. అయితే వేరుశనగను ఎక్కువ మంది ప్రజలు ఇష్టపడతారు. ఎందుకంటే వేరుశనగ ధర తక్కువ. అదనంగా, వేరుశెనగలో ప్రోటీన్లు మరియు అధిక-నాణ్యత కొవ్వులు పుష్కలంగా ఉంటాయి.

వేరుశెనగ యొక్క ప్రయోజనాలు వేరుశనగలు జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. అలాగే, వేరుశెనగ రక్త స్థాయిలను స్థిరంగా ఉంచుతుంది. వేరుశెనగ తినడం వల్ల శరీర బరువు పెరగకుండా ఆకలిని అదుపులో ఉంచుకోవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. వేరుశనగ మన జీవక్రియను పెంచుతుంది మరియు మలబద్ధకం మరియు గుండె సంబంధిత వ్యాధుల నుండి మనలను రక్షిస్తుంది.

బరువు తగ్గడానికి మకానా/తామర గింజలు మకానాలో మన శరీరానికి కావాల్సిన పొటాషియం, ఐరన్, కాల్షియం, ప్రొటీన్, మెగ్నీషియం వంటి పోషకాలు ఉన్నాయి. కాబట్టి ఇది మన శరీర బరువును తగ్గిస్తుంది మరియు మన కండరాలను బలపరుస్తుంది. మకానాలో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు చాలా మంది దీనిని తినడానికి ఇష్టపడతారు. 50 గ్రాముల మకానాలో 180 కేలరీలు మాత్రమే ఉంటాయి. ఇందులో అనారోగ్యకరమైన కొవ్వులు కూడా ఉండవు.

ఇతర ప్రయోజనాలు మకానాలో కెంప్ఫెరోల్ అనే ఫ్లేవనాయిడ్ ఉంటుంది. ఇది శరీరం యొక్క వాపు మరియు అకాల వృద్ధాప్యం వంటి సమస్యలను నివారిస్తుంది. మరియు మకానా భోజనాల మధ్య మనకు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. మకానాకు బరువు తగ్గడమే కాకుండా గుండె సమస్యలు, నిద్రలేమి, మధుమేహం, సంతానలేమి వంటి వ్యాధులను నయం చేసే శక్తి కూడా ఉంది.

ఇది వేరుశెనగ? మకానా? వేరుశెనగ మరియు మకానా రెండూ దాదాపు సమానమైన పోషకాలను కలిగి ఉంటాయి. ఈ రెండు పోషకాలు మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి మరియు అతిగా తినకుండా నిరోధిస్తాయి మరియు అదే సమయంలో అనారోగ్యకరమైన ఆహారాల పట్ల మన కోరికలను తగ్గిస్తాయి. కాబట్టి మనం మన ఆహార జాబితాలో ఈ ఆహారాలను ఎక్కువగా చేర్చుకోవచ్చు.

వేరుశెనగ మరియు మకానా మధ్య ఉన్న ముఖ్యమైన వ్యత్యాసం అవి కలిగి ఉన్న కేలరీల పరిమాణం. వేరుశెనగలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అదే సమయంలో మకానాలో తక్కువ కేలరీలు ఉంటాయి.

కాబట్టి తక్కువ కేలరీలు కావాలనుకునే వారు మకానా తినవచ్చు. ఎక్కువ క్యాలరీలు కావాల్సిన వారు వేరుశెనగ తినవచ్చు. అదే సమయంలో ఈ రెండింటిని కలిపి తింటే మరిన్ని లాభాలు వస్తాయి. వేరుశెనగ మరియు మకానాను వేయించి మన సలాడ్లలో కలపవచ్చు. కానీ ఏదీ అతిగా ఉండకూడదు.

# భోజనం ఈ విధంగా చేస్తే.. ఆరోగ్యానికి మంచిది..!



చాలా వరకు జబ్బులు కడుపు నొప్పితోనే స్టార్ట్ అవుతాయి. మన కడుపు హెల్తీగా ఉంటే.. మనం చాలా వరకు ఆరోగ్యంగా ఉంటాం. ఈ రోజుల్లో గ్యాస్, మలబద్ధకం, ఎసిడిటీ, అపానవాయువు, యాసిడ్ రిఫ్లక్స్, డయేరియా, వాంతులు, కడుపు నొప్పి, పేగు అవరోధం, కడుపులో మంచి, ఇన్ఫ్లమేషన్, పేగు సమస్యలతో చాలా మంది బాధపడుతున్నారు. ఈ ఆరోగ్య సమస్యలకు ప్రధాన కారణం మన ఆహారపు అలవాట్లే. మనం ఆరోగ్యంగా ఉండటానికి.. మంచి ఆహారం చాలా అవసరం. మనం తీసుకునే ఆహార నాణ్యత, సమయం, పరిమాణంపై శ్రద్ధ వహించాలి. మనం ఆహారం తిసుకునేప్పుడు కొన్ని నియమాలు పాటిస్తే.. అరోగ్య సమస్యలు దూరంగా ఉంటాయి. మీరు పౌష్టికాహారం తీసుకుంటున్నా.. దాన్ని సరైన సమయంలో, తగిన పరిమాణంలో తీసుకోకపోతే.. లాభం కంటే హాని జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఆయుర్వేద వైద్యురాలు దీక్షా భావ్‌సర్ ఆహారం తీసుకునేప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. వీటిని అనుసరిస్తే.. కడుపు ఆరోగ్యంగా ఉంటుందిని, జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుందని, తీవ్ర ఆరోగ్య సమస్యలు దూరం అవుతాయని చెప్పారు.

ఆయుర్వేదం ఆరు రుచులను (తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు) పేర్కొంది. ప్రతి రుచి శరీరంలో శక్తిని, కమ్యూనికేషన్‌ను సృష్టిస్తుంది. శరీరాన్ని శక్తివంతంగా, ఫిట్‌గా మార్చడానికి అన్ని రుచులు అవసరం. మీరు తినే ఆహారంలో చిన్నమొత్తంలో ప్రతి టేస్ట్‌ను చేర్చడానికి ప్రయత్నించండి.

**నిద్రపోయే మూడు గంటల ముందే డిన్నర్ పూర్తి చేయండి..** నిద్రపోయే మూడు గంటల ముందే భోజనం పూర్తిచేయండి. నిద్రలో.. శరీరానికి, మెదడుకు విశ్రాంతి అవసరం, దీంతో ఇవి స్వయంగా హీల్ అవుతాయి. మన శరీరంలోని శక్తి.. జీర్ణక్రియకు డైవర్ట్ అయితే.. మెంటల్ హీలంగ్, ఫిజికల్ హీలింగ్ ఆగిపోతుంది. ఈ అసమతుల్యతను నివారించడానికి ఆయుర్వేదం రాత్రిపూట నిద్రపోయే మూడు గంటల ముందే తేలికపాటి ఆహారం తీసుకోవాలని సూచించింది.

**హెర్బల్ టీ తాగండి..** మీ బ్రేక్‌ఫాస్ట్, లంచ్ మధ్యలో హెర్బల్ టీ తీసుకోండి. హెర్బల్‌టీ తాగితే చిరుతిండి క్రేవింగ్ తగ్గుతుంది. హెర్బల్‌టీ శరీరాని డీటాక్స్ చేస్తుంది. జీర్ణక్రియను ప్రేరేపిస్తుంది.

**లంచ్ టైమ్‌లో ఎక్కువగా తినండి..** పగలు, మన జీర్ణక్రియ వేగంగా పనిచేస్తుంది. భోజనం సమయంలో ఎక్కువగా తీసుకుంటే మన జీర్ణవ్యవస్థ తక్కువ శక్తితో పోషకాలను విచ్ఛిన్నం చేసి శరీరానికి అందిస్తుంది. కష్టంగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలను భోజనం సమయంలో తీసుకుంటే మంచిది.

# హెయిర్ డస్టింగ్‌తో మీ జుట్టు పొడుగ్గా అవుతుంది, స్ప్లిట్స్ పోతాయి, ఇంకా ఎన్నో లాభాలు

పొడవైన, ఒత్తైన జుట్టు కావాలని ప్రతి ఒక్క మహిళకు కూడా ఉంటుంది. తాచుపాము లాంటి జుట్టు కావాలని ప్రతి ఒక్కరికీ కోరికగా ఉంటుంది. ఆరోగ్యకరమైన జుట్టు కావాలని, జుట్టు ఊడిపోకుండా బలంగా తయారవ్వాలని రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. షాంపులు పెడుతుంటారు. లోషన్లు, కండీషనర్లు వాడుతుంటారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా జుట్టును ఆరోగ్యంగా చూసుకోవడం అంత సులభమేమీ కాదు. జుట్టు చివర్లు చిట్లిపోవడం, జుట్టు రాలడం, పలుచగా మారడం, పొడిబారిపోవడం ఇలాంటి చాలా సమస్యలు వేధిస్తుంటాయి. వాటన్నింటికి హెయిర్ డస్టింగ్ మంచి పరిష్కారమని నిపుణులు చెబుతున్నారు.

హెయర్ డస్టింగ్ టెక్నిక్ ఈ మధ్యకాలంలో చాలా ప్రాచుర్యం పొందింది. అసలు హెయిర్ డస్టింగ్ అంటే ఏంటి? దాని వల్ల జుట్టు ఆరోగ్యంగా ఎలా తయారవుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**హెయిర్ డస్టింగ్ అంటే ఏంటి?**

హెయిర్ డస్టింగ్ అంటే హెయిర్ కటింగ్ టెక్నిక్. ఇది జుట్టు పొడవును తగ్గించకుండా స్ప్లిట్ చివర్లను తొలగించే టెక్నిక్. ఈ ప్రత్యేకమైన హెయిర్ మెయింటెనెన్స్ టెక్నిక్ అన్ని హెయిర్ టైప్‌లు, టెక్చర్లకు అనుకూలంగా ఉంటుంది.

హెయిర్ డస్టింగ్ పద్ధతిలో జుట్టు చివర్లను తొలగిస్తారు. ఈ పద్ధతిలో జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే చక్కగా కనిపిస్తుంది.

**హెయిర్ డ్రస్టింగ్ ప్రయోజనాలు:**

**1. హెయిర్ స్ప్లిట్స్‌ను తొలగిస్తుంది**



మీరు స్ప్లిట్ చివర్లను సకాలంలో తొలగించకపోతే, అదే జుట్టు మరింత దెబ్బతినడానికి, విరిగిపోవడానికి దారితీయవచ్చు. హెయిర్ డస్టింగ్ టెక్నిక్‌తో, జుట్టు చక్కగా, మెయింటెన్డ్‌గా, హెల్తీగా ఒత్తుగా కనిపిస్తుంది.

**2. డబ్బు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు**

ఎక్కువగా, హెయిర్ స్టైలిస్టులు నిర్దిష్ట విరామం తర్వాత మీ జుట్టును కత్తిరించుకోవాలని సలహా ఇస్తారు. సెలూన్లలో ట్రిమ్ చేయడానికి అదనపు బక్స్ ఖర్చు చేయడం కూడా దీని అర్థం కావచ్చు. హెయిర్ డస్టింగ్ ఇంట్లోనే చేసుకోవచ్చు కాబట్టి, చివర్ల చివర్లను మచ్చిక చేసుకోవడానికి మీరు డబ్బు ఖర్చు చేయనవసరం లేదు!

**3. జుట్టు పొడవుకు అంతరాయం కలిగించదు**

తమ జుట్టును పొట్టిగా కత్తిరించుకోవడం ఇష్టం లేని వారు లేదా తమ విలువైన వెంట్రుకలు క్రమ వ్యవధిలో కత్తిరించడాన్ని అభినందించని వారు జుట్టు పొడవును కాపాడుకోవడానికి హెయిర్ డస్టింగ్‌ను పరిగణించాలి.

**హెయిర్ డస్టింగ్‌ను ఇంట్లోనే ఎలా చేసుకోవాలంటే..**

1. జుట్టు మొదట చక్కగా దువ్వుకోవాలి. తర్వాత వాటిని విడదీయాలి. ఏమైనా చిక్కులు ఉంటే తీసేసుకోవాలి.

2. జుట్టును సమాన భాగాలుగా చేయాలి. వాటిని అలాగే ఉంచడానికి క్లిప్పులు ఉంచాలి.

3. ఒక్కో భాగాన్ని పట్టుకుని అర అంగుళం జుట్టుని కత్తెరతో, స్ప్లిట్ చివర్లను జాగ్రత్తగా కత్తిరించాలి. ఇలా జుట్టు కట్ చేసుకోవాలి.

4. జుట్టును స్నిప్ చేయడం పూర్తయిన మీద పడ్డ చిన్న చిన్న వెంట్రుకలను దులిపేసుకోవాలి.

హెయిర్ డస్టింగ్‌లో జుట్టు పొడుగును తగ్గించడం కాదు.. చిట్లిపోయిన చివర్లను మాత్రమే తొలగిస్తాం.

హెయిర్ డస్టింగ్ ఎప్పుడెప్పుడు చేసుకోవాలి?

చాలా మంది స్టైలిస్టులు 6 నుండి 8 వారాల తర్వాత హెయిర్ డస్టింగ్ చేసుకోవాలని సిఫార్సు చేస్తారు. అయితే జుట్టు ఎంత ఆరోగ్యంగా ఉంది, జుట్టును ఎలా చూసుకుంటారు అనే దానిపై ఎప్పుడెప్పుడు హెయిర్ డస్టింగ్ చేయాలనేది ఆధారపడి ఉంటుంది. హీట్ స్టైలింగ్ సాధనాలను ఉపయోగించే వారు, పల్చని జుట్టు ఉన్న వాళ్లు, చివర్లు చిట్లిపోయిన వారు హెయిర్ డస్టింగ్‌ను తరచూ చేయించుకోవడం మంచిది.

# పెరుగు ఆరోగ్యానికి మంచిదే కానీ వీటితో కలిపి తీసుకుంటే ఇంతే సంగతులు



పెరుగు ఆరోగ్యానికి చాలా మంచిది. ఎందుకంటే ఇందులో ప్రోటీన్లు కాల్షియం, విటమిన్లు, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాంటి పెరుగును కొన్ని పదార్థాలతో మిక్స్ చేయకూడదు.

పెరుగుతో ఆరోగ్యపరంగా చాలా ప్రయోజనాలున్నాయి. క్రమం తప్పకుండా రోజూ పెరుగు సేవిస్తే అధిక బరువు సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. పెరుగు ఆరోగ్యానికి ఎంత మంచిదైనా సరే..కొన్ని పదార్థాలతో కలిపి పెరుగు తీసుకోకూడదు. వాస్తవానికి పెరుగు కడుపు చాలా మంచిది. కానీ ఒకవేళ మినపప్పుతో కలిపి పెరుగు తీసుకుంటే పలు అనారోగ్య సమస్యలు ఉత్పన్నమౌతాయి. కడుపులో గ్యాస్, బ్లోటింగ్, స్వెల్లింగ్, మలబద్ధకం, వాంతులు, అజీర్ణ సమస్యలు ఎదురుకావచ్చు.

పెరుగుతో పాలు పొరపాటున కూడా తీసుకోకూడదు. ఎందుకంటే ఇలా చేస్తే కడుపులో గ్యాస్, బ్లోటింగ్, మలబద్ధకం, వాంతులు, అజీర్ణం సమస్యలు ఉత్పన్నం కావచ్చు. మీక్కూడా ఆ అలవాటుంటే వెంటనే ఆ అలవాటు మానుకోవల్సిందే. లేకపోతే ఆరోగ్యం వికటిస్తుంది.

చాలామంది పెరుగు పచ్చడి లేదా రాయితాలో వివిధ రకాల కూరగాయలతో పాటు ఉల్లిపాయలు కూడా కలుపుతుంటారు. కానీ ఇది ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఉల్లిపాయలతో పెరుగు తీసుకుంటే కడుపు సంబంధిత సమస్యలు, ఎలర్జీ రావచ్చు.

# డైట్‌లో ఈ మూడు మసాలా దినుసులుంటే..మధుమేహం ఎంత ఉన్నా ఇట్టే తగ్గిపోతుంది

దేశంలోనే కాదు..ప్రపంచమంతా మధుమేహం కేసులు పెరుగుతున్నాయి. మందుల్లేకుండా ఈ వ్యాధిని నియంత్రించడం కష్టంగా మారుతోంది. అయితే చిన్న చిన్న మార్పుల ద్వారా డయాబెటిస్ నియంత్రించవచ్చు.

డయాబెటిస్ నియంత్రించేందుకు కిచెన్‌లో లభించే కొన్ని వస్తువులు చాలు. ఇంట్లో ఉండే మసాలా దినుసుల్ని డైట్‌లో భాగంగా చేసుకుంటే బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రించుకోవచ్చు. ఇందులో ప్రధానంగా చెప్పుకోవల్సింది మెంతుల గురించి. మెంతి గింజలు మధుమేహానికి చాలా ఉపయోగకరం. మెంతుల్లో ఫైబర్, యాంటీ బయోటిక్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. మెంతులతో షుగర్ నియంత్రణలో ఉంటుంది. మెంతుల్ని నానబెట్టి తీసుకుంటే చాలా లాభదాయకం. అయితే ప్రతిరోజూ పరగడుపున తీసుకుంటే మంచి ఫలితాలుంటాయి.

నల్ల మిరియాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు డయాబెటిస్ నియంత్రణకు దోహదపడతాయి. నల్ల మిరియాల పౌడర్, పసుపు కలిగి తాగితే మంచిది. భోజనానికి గంట ముందు ఇది తీసుకుంటే మెరుగైన ఫలితాలుంటాయి.




**దాల్చినచెక్క:** దాల్చినచెక్కలో చాలా ఔషద గుణాలున్నాయి. డయాబెటిస్‌కు దాల్చినచెక్క చాలా మంచిది. దాల్చినచెక్కతో చేసే కాడా షుగర్‌ను నియంత్రిస్తుంది. దాల్చినచెక్కను పసుపు, మెంతులతోకలిపి పౌడర్ చేసుకోవాలి. ఈ పౌడర్‌ను రోజూ పరగడుపున వేడి నీళ్లతో తీసుకోవలి. డయాబెటిస్ నియంత్రణకు ఇది చాలా బాగా పనిచేస్తుంది.

**డైట్ ఎలా ఉండాలి:** డయాబెటిస్ నియంత్రించేందుకు డైట్‌పై ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఎందుకంటే తినే ఆహారం నేరుగా బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను పెంచుతుంది. డయాబెటిస్ నియంత్రణలో ఉండాలంటే...కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి. లో గ్లైసెక్ ఇండెక్స్, హై ఫైబర్, ప్రొటీన్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే పదార్థాలు తీసుకోవల్సి ఉంటుంది.

## దేవరాపల్లిలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ : డిప్యూటీ సీఎం బూడి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పేద విద్యార్థులకు డిజిటల్ విద్య విధానములతో కూడిన పాఠ్యాంశాలు మరింత సులభంగా అర్థమయ్యేలామెరుగైన చదువుల ఉన్నత చదువులు ప్రతి పేద విద్యార్థి అందుకునేల

ప్రభుత్వ పాఠశాలలో నూతన విద్యా విధానానికి నాంది పలికిన మనసున్న నాయకుడు ముఖ్యమంత్రి జగన్ అని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మన విద్యార్థులు మరింత ప్రతిభావంతంగా రాణించేందుకు మాతృభాషతో పాటు ఆంగ్లం భాషను అనర్గళంగా మాట్లాడే స్థాయిలో నేటి విద్యార్థుల సిద్ధం అయ్యారు అని ఆయన అన్నారు. గురువారం దేవరాపల్లి లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన నాలుగు పాఠశాల విద్యార్థులకు ట్యాబ్ లను మంత్రి అందజేశారు. సీయం జగన్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు కీలపర్తి రాజేశ్వరి భాస్కర్ జడ్పిటిసి కర్రీ సత్యం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో అనకాపల్లి పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కుంచా వారి గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఈ నెల 24న అత్యంత ఘనంగా నిర్వహించేందుకుఅన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఉత్సవ కమిటీ చైర్మన్ పాండురంగ సత్యారావు తెలిపారు.



పండగ సందర్భంగా పట్టణంలోని మెయిన్ రోడ్ లో భారీ విద్యుత్ అలంకరణ, నేలవేషాలు కార్యక్రమాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టుతెలిపారు. జిల్లాలోని ప్రముఖులను రాజకీయ నాయకులను ఆహ్వానించడం జరిగింది ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు. కోరుకొండ సాంబశివరావు, పాలూరి శ్రీనివాసరావు, అబ్బులు, బిఎస్ఎన్ఎల్ రామకృష్ణ, వానపల్లి ఈశ్వరరావు, బండి జగదీష్, కుంచా అది బాబు, కుంచా నందు, కుంచా చిట్టిబాబు, కుంచా చిన్ను, దివాకరం, సందీప్, ప్రసాద్, కమిటీ సభ్యులు తదిరులు పాల్గొన్నారు.

### సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎడ్ల పరుగు పందెముల బహుమతులు ప్రధానం చేసిన డిప్యూటీ సీఎం



**చోడవరం/దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా, చీడికాడ మం, చుక్కపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పందాలు నిర్వహించారు. ఈ ఎడ్ల పందాల పోటీలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. అనకాపల్లి, విజయనగరం, కాకినాడ, కోనసీమ, విశాఖ, పశ్చిమగోదావరి జిల్లాల నుండి 15 జట్లు ఈ పోటీలలో పాల్గొన్నాయి. పోటీలో గెలిచిన మొదటి మూడు బహుమతులు కాకినాడ జిల్లాకు దక్కాయి.అనంతరం విజేతలైన వారికి మంత్రి చేతుల మీదుగా నగదు, బహుమతులను ప్రదానం చేశారు. రాష్ట్రం ఎక్కడ లేని విధంగా సీయం జగన్ జన్మదినవేడుకలను నిర్వహించిన చుక్క పల్లి గ్రామ వైసీపీ నాయకులను మంత్రి ముత్యాల నాయుడు అభినందించి, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు ఉరుకోటి అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు రాజబాబు, జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనురాధ, స్థానిక జడ్పిటిసి లాలం శారద వరలక్ష్మి, ఎంపీపీ కురచ జయమ్మ, సీనియర్ నాయకులు సుంకర శ్రీనివాస్ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఫార్మల్ లో 75% స్థానికులకు ఉపాధి కల్పించాలి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో భూ నిర్వాసిత గ్రామాల స్థానికులకు75 శాతం ఉపాధి కల్పించాలని మండల వైకాపా మాజీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు శుక్రవారం డిమాండ్ చేశారు. రాంకీ ఫైర్ స్టేషన్ లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని, ఎన్నో సంవత్సరాలుగా ఆయా కంపెనీల కాంట్రాక్టర్ల దగ్గర కార్మికులుగా పనిసేస్తున్న స్థానికులకు ప్రతి సంవత్సరం ఇంక్రిమెంట్ 5000 రూపాయలు మరియు బోనస్ ఇవ్వాలని లేనిపక్షంలో కంపెనీ ఉద్యోగులుగా వారిని పరిగణించాలని, సి,ఇ.టి.పి. సివిల్ విభాగంలో పురుషులతో సమానంగా మహిళలకు వేతనం ఇవ్వాలని, అలాగే ఫార్మా కంపెనీల నిర్మాణములకు భూమిని ఇచ్చిన రైతులకు రాంకీ యాజమాన్యం ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని లేని పక్షంలో ఇండ్లు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు జీవనోపాధి కొరకు ప్రతి ఇంటికి నెలకు10,000 రూపాయల చొప్పున చెల్లించాలని, ఫార్మా కంపెనీలు పొల్యూషన్ వెదజల్లుతున్న నిర్వాసిత గ్రామాలు ప్రజలు అనారోగ్యానికి గురైన కిడ్నీ వ్యాధులకు, ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వ్యాధులు బారిన పడి మృత్యువాత పడిన కుటుంబాలకు నష్ట పరిహారం లేదా ఆయా కుటుంబాలకు నెలసరి జీవనోఉపాధి క్రింద నెలకు 20 వేల రూపాయలు రాంకీ యాజమాన్యం ఇవ్వాలని, భూగర్భ జలాలు కలుషితం అవడం వలన చెరువుల క్రింద ఉన్న ఆయకట్టుదారులు రైతుల పంటలు వేసుకోవడానికి వీలుకాలేనందున, పంటలు పండక పోవడం,, ఫార్మా నిర్వాసిత గ్రామాలకు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, రైతుల భూములను రాంకీ యాజమాన్యం గ్రీన్ బెల్ట్ గా ప్రకటించడం వలన రైతులకు నష్టం కలుగుతున్నందున రైతులకు నష్టపారిహారం రాంకీ కంపెనీ చెల్లించాలి. ఫార్మా కంపెనీలు గ్రీన్ బెల్టులు పెంచకపోవడం వలన పర్యావరణం దెబ్బతిని చుట్టుప్రక్కల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. తాడి గ్రామ తరలింపును రాంకీ యాజమాన్యం పూర్తి భాద్యత తీసుకొని గ్రామ ప్రజలను కాపాడాలి. ఈ సమస్యలపై అధికారులు, స్థానిక ఎమ్మెల్యే అదీప్ రాజ్ చొరవ తీసుకొని స్థానికులకు, నిర్వాసితులకు న్యాయం చేయాలని చిన్నారావు కోరారు.

## ఉదయకుమార్ కు జీవిత సాఫల్య సేవ పురస్కారం!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆర్.కె కళా సాంస్కృతిక ఫౌండేషన్ 20 22 సంవత్సరానికి ప్రకటించిన జీవిత సాఫల్య సేవ పురస్కారం అవార్డు విశాఖ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, చాన్వికా జ్యోతి తెలుగు దినపత్రిక ప్రధాన సంపాదకులైన వడ్డాది ఉదయకుమార్ కు లభించింది. జర్నలిజంలో సుమారు 30 సంవత్సరాలుగా ఉదయకుమార్ సేవలు అందిస్తున్న నేపథ్యంలో జీవిత సాఫల్య పురస్కారాన్ని ఆర్. కె. కళ సాంస్కృతిక ఫౌండేషన్ యాజమాన్యం ప్రకటించింది .ఈ నెల 25న తిరుపతి మహతి ఆడిటోరియంలో జరగనున్న కార్యక్రమంలో ఈ అవార్డును ఉదయకుమార్‌కు ప్రధానం చేయనున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఉదయ కుమార్ మాట్లాడుతూ జర్నలిజంలో చిరకాలంగా తాను చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తమ పత్రిక ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అవగాహనకల్పించడంతోపాటు ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతామని ఉన్నారు.ఈ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందని, ఉదయకుమార్ పేర్కొన్నారు.

## ఆప్యాయంగా పలకరిస్తూ.. యోగక్షేమాలు అడుగుతూ.ముందుకు సాగిన 'గడపగడపకు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ దూకుడు పెంచారు. కసింకోట మండలంలో గురు, శుక్రవారాల్లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ 800 కు పైగా గడపలు తిరిగి ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ.. యోగక్షేమాలు అడుగుతూ.. ముందుకు సాగారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంజూరు చేసిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందిస్తూ, స్థానికంగా ఉన్న సమస్యలు తెలుసుకుంటూ, వాటి సత్వర పరిష్కారానికి ఆదేశాలు జారీ చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు మంత్రి అమర్నాథ్..కసింకోటలోని కాళ్ల వారి వీధి, ముస్లిం వీధి, పూసర్ల వారి ఎస్సీ కాలనీ, తగరంపూడి వాళ్ళ దొడ్డి, కస్పా వీధి, రౌతు వీధి, కంచిపాటి వీధి, కరణం వీధి తదితర ప్రాంతాల్లో మంత్రి అమర్నాథ్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. అమర్నాథ్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత కసింకోట ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారు. సీసీ రోడ్ల నిర్మాణానికి పెద్దపేట వేశారు. అక్కడక్కడ వీధి కాలువలు, విద్యుత్ సౌకర్యంలో ఉన్న లోపాలను స్థానికులు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పిసినికాడ ఎస్సీ కాలనీకి సంబంధించిన స్మశాన వాటిక



ఆక్రమణకు గురైందని దీనిపై చర్య తీసుకుని రెల్లి, విశ్వబ్రాహ్మణ, బోయి కులాల వారికి స్మశాన వాటికను అందుబాటులోకి తేవాలని స్థానిక అంబేద్కర్ యువజన సేవా సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు . దీనిపై మంత్రి స్పందించి రెవెన్యూ అధికారులు తగిన చర్య తీసుకోవాలని ఆదేశించారు.ఇది ఇలా ఉండగా లెంక ప్రవీణ్ కుమార్ కొంతకాలం కిందట క్యాన్సర్ వ్యాధితో మరణించాడు. అయితే అతని వైద్యానికి భారీ మొత్తంలో ఖర్చు అయిందని, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించాలని మంత్రి అమర్నాధుని కోరారు. సచివాలయ సిబ్బంది దీనికి సంబంధించిన పత్రాలను ముఖ్యమంత్రి కార్యాలయానికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం రౌతి వీధి, పూసర్ల వారి వీధి అంగన్వాడీ కేంద్రాలను మంత్రి అమర్నాథ్ సందర్శించి సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గతంలోని ఏ ప్రభుత్వము చేపట్టనన్ని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జగన్మోహన్ రెడ్డిని మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు అర్థం లేని విమర్శలు చేస్తున్నాయని ప్రజలు వాటికి పట్టించుకోనవసరం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి-గున్నయ్య నాయుడు కశింకోట జడ్పీటీసీ దంతులూరి శ్రీధర్ రాజు మంత్రి జయ రజని అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలకా రవి, మలసాల కిషోర్ కశింకోట వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి-శ్రీనివాస్ ఉప సర్పంచ్ నడిపల్లి లక్ష్మి-నాయుడు ఎంపీటీసీలు యల్లపు నూకరత్నం చేవెట్టి చంద్రమ్మ సచివాలయం సిబ్బంది మరియు వార్డ్ మెంబర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు కాపు సంఘం వన సమారాధనకు చురుకుగా ఏర్పాట్లు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల 25న అనకాపల్లి నియోజకవర్గ తూర్పు కాపు నాయకులు మండలంలోని కొత్తూరు శ్రీ హేమగిరి సత్యనారాయణ స్వామి కొండ వద్ద వన సమారాధన కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించేందుకు నిర్వాహకులు చురుకుగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి తూర్పు కాపు వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఏర్పాట్లపై శుక్రవారం పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. సంఘ అధ్యక్షులు పలకా రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నెల 25వ తేదీన హేమగిరి సత్యనారాయణస్వామి వారి కొండవద్ద భారీ ఎత్తున వన సమారాధన నిర్వహించేందుకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి అన్నారు.ఈ వన సమారాధనకు సంఘ పెద్దలు మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ, మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్, మాజీ మంత్రులు విశాఖ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, ముత్తంశెట్టి



శ్రీనివాసరావు, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, మాజీ శాసనసభ్యులు పప్పల చలపతిరావు పంచకర్ల రమేష్ బాబు చింతలపూడి వెంకటరామయ్య, రాష్ట్ర తూర్పు కాపు సంఘ చైర్మన్ మామిడి శ్రీ కాంత్, జనసేన పార్టీ నాయకులు సుందరపు విజయ్ కుమార్, గడ్డం బుజ్జి అనకాపల్లి కసింకోట మండల ఎంపీపీలు, కార్పొరేటర్లు మార్కెట్ కమిటీ చైర్మన్, విశాఖ డైరీ డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్లు అనకాపల్లి జిల్లా తూర్పు కాపు పెద్దలు కాపు కుటుంబ సమేతంగా, పాల్గొని విజయవంతం చేయాలని సమావేశంలో




వక్తలు మాట్లాడారు.. ఈ సమావేశంలో కాపు నాయకులు కోరుకొండ శివ ఎడ్ల త్రినాథరావు, సకలా గోవిందరావు, పలకా సత్యనారాయణ, గొన్నాబత్తుల వెంకటరమణ, శ్రీరామదాసు గోవిందరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, నడిపల్లి గణేష్, ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, జాజుల రమేష్ ,గల్లా కొండలరావు,కర్రి బాబి, పాండ్రంకి సత్యారావు, కోట్ని అయ్యన్నదొర, నారిపిన్ని చంద్రశేఖర్, సిరిగిరిశెట్టి కృష్ణమోహన్, కటారి రాజు మజ్జి అర్జునరావు,శిడగడం బాబూరావు, సత్యనారాయణ (ఆర్టీసీ)చవితిన నర్సింగరావు, నల్లల శ్రీనివాసరావు, మద్దాల కూర్మారావు, గరికి వెంకట్రావు, మద్దాల వెంకటరమణ, మరపురెడ్డి కోటేశ్వరరావు,ఆలుగుబిల్లి శంకర్రావు కోవెల రవి, బొలిశెట్టి మాధవ, బొండా శంకర్రావు తదితరులు పాల్గొన్నారు



# చోడవరం కార్యాలయంలో వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం



**చోడవరం/దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశము లో అజెండాలో ప్రస్తావించిన అంశాలు పరిగణలోకి తీసుకొని 20 అంశాలతో కార్యక్రమం జరిగింది, ఈ సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షురాలు గాడి కాసు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది, ఈ సమావేశానికి ప్రభుత్వ విప్పు చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు అన్ని శాఖల అధికారుల అభివృద్ధి సమస్యలపై వివరించారు, ముందుగా వ్యవసాయ శాఖ సంబంధించిన సమస్యలపై అగ్రికల్చరల్ అధికారి ఈ పావని ఖరీఫ్ సీజన్ సంబంధించి ఆర్ బి కే ల ద్వారా తొమ్మిది సెంటర్లో ధాన్యం కొనుగోలు సేకరణకు సిద్ధం చేశామన్నారు అలాగే రవి సీజన్ సంబంధించి ప్రస్తుతం మినుములు పెసలు గ్రౌండ్ నట్ రైతులు ఈ క్రాప ద్వారా అందుబాటులోకి ఇస్తున్నామని వివరించారు కం దే పల్లి పిఎసిఎస్ అధ్యక్షులు సేనాపతి సత్యారావు మాట్లాడుతూ వ్యవసాయ పంట నష్టం పై పంటల బీమా అందడం లేదని దానికి అధికారులు స్పందించలేదని నాకున్న రెండు ఎకరాల పొలం నష్టపోతే దానికి పరిహారం అందలేదని అధికారులు స్పందించి సకాలంలో పంట పొలంలో సందర్శించి పూర్తి సర్వే చేసి దాని నివేదికను ప్రభుత్వానికి పంపినట్లయితే దానికి నష్టపరిహారం వచ్చేదని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు

అలాగే పీహెచ్సీ డాక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం కోవిడ్, సదరం సమస్యలపై దృష్టి సారిస్తున్నామని సదరంలో ఆర్కేసెడ్ బోన్స్ సమస్యలు ఉంటే పర్సంటేజ్ ని పెట్టి స్పందనలో అప్లై చేసుకోవాలని ముందుగా స్పాట్ బుక్ చేసుకుంటే తర్వాత జిల్లాలో స్పందన కార్యక్రమంలో సదర క్యాంపులో భాగంగా సమస్యలు పరిష్కారం అవుతాయని క్యాన్సిలేషన్ పై మాకు ఎటువంటి ఆదేశాలు రాలేదని ప్రభుత్వ అధికారులు నిబంధనల ప్రకారం అర్హులైన వారు ఎవరైనా ఉంటే సదరు క్యాంపుకు అప్లై చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ తాసిల్దారు ఎల్ తిరుమల బాబు, ఎంపీడీవో ఎస్వి శ్యాంసుందరి, వైస్ ఎంపీపీ, బుద్ధ గంగరాజు, మార్కెట్ చైర్మన్ ఏడువాక సత్యారావు, అన్ని శాఖల వ్యవసాయం వైద్యం విద్య ఆర్డబ్ల్యూజే మంచినీటి సరఫరా, సిసి సంక్షేమ శాఖ ఫారెస్ట్, ఆర్ అండ్ బి, హౌసింగ్ రెవిన్యూ మొదలగు అన్ని శాఖ అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

మీటింగ్ అనంతరం సర్వసభ్య సమావేశంలో అందరికీ భోజనం ఏర్పాట్లు కూడా చేశారు.

# జాతీయ రైతు దినోత్సవం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** స్థానిక కౌలు రైతులతో రైతు దినోత్సవం జరుపుకున్న పార్వతీపురం జనసేన నాయకులు. రైతులకు శాలువాతో సన్మానం.రైతు సంక్షేమం కోసమే జనసేన పనిచేస్తుంది అని రైతులకు వివరించిన పార్టీ నాయకులు.వైసీపీ ప్రభుత్వంలో రైతులు పడుతున్న కష్టాలు అడిగి తెలుసుకున్నారు.పవన్ కళ్యాణ్" కి తప్పకుండా ఈసారి అవకాశం ఇస్తాం అని రైతులు హామీ ఇచ్చారు.పార్టీ ఆదేశాలు మేరకు ఈరోజు జాతీయ రైతు దినోత్సవం స్థానిక పార్వతీపురం కౌలు రైతులు లతో జరుపుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో చందక అనీల్ కుమార్, గొర్లి చంటి, రెడ్డి కరుణ, రాజాన రాంబాబు, బంటు శిరీష్, ఇజ్జడ అప్పలరాజు, నేయిగాపుల సురేష్, గునాన నరేష్, సిరిపురం గౌరీ, బార్నల పవన్, మండల శరత్, మానేపల్లి ప్రవీణ్, సంబంగి రమేష్, పైలా శ్రీను, మానపురం గణేష్, వీరపిండి గణేష్, కందిశ దిలీప్, రామకృష్ణ, తిరుమల, గణేష్ తదితరులు మరియు సీతానగరం మండలం నుంచి సీతానగరం మండల అధ్యక్షులు పాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే అక్కడ ఉన్న రైతులకి శాలువాతో సన్మానించి అధినేత "పవన్ కళ్యాణ్" రైతులు పక్షాన ఉంటూ వాళ్ల సక్షేమం కోసం ఏమేమి చేస్తున్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులు కోసం ఎం చేయబోతున్నారు అనే విషయాన్ని చెప్పడం జరిగింది. అలాగే రైతులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో రైతు పడుతున్న కష్టాలు జనసేన నాయకులకు చెప్పతు రైతులకోసం ఇంత చేస్తున్నా "పవన్ కళ్యాణ్" గారికి తప్పకుండా ఈసారి అవకాశం ఇస్తాం అని హామీ ఇవ్వడం ఇచ్చారు. ఆఖరిగా కడుపు నింపే రైతన్నల కంట కన్నీరు కారని, లక్షలాది ఎకరాల భూమిని సాగులోకి తీసుకొచ్చే కౌలు రైతుల ఆత్మహత్యల వార్తలు లేని సమాజాన్ని తీసుకురావాలని జనసేన పార్టీ తరపున ఆకాంక్షిస్తూ రైతు సోదర, సోదరీమణు లకు జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు. తెలపడం జరిగింది.

# సఖి గ్రూపుల సహాయంతో సామాజిక చైతన్యం

**విజయనగరం:** జిల్లాలో అత్యంత ప్రతిష్మాత్మకంగా తీసుకొని ఆచరణలో పెట్టిన సిఖి గ్రూపుల ద్వారా సామాజిక చైతన్యం పెరిగిందని, అదే తరహాలో అమలు చేసిన చిట్టి గురువుల కార్యక్రమం ద్వారా జిల్లాలో అక్షరాస్యత 78 నుంచి 93 శాతానికి పెరిగిందని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి పేర్కొన్నారు. ఇదంతా జిల్లా స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు అందరూ సమష్టిగా కృషి చేసి సాధించిన విజయమని హర్షం వ్యక్తం చేశారు. గుడ్ గవర్నెన్స్ వారోత్సవాల్లో భాగంగా స్థానిక రెవెన్యూ కల్యాణ మండపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా ప్రజల్లో ముఖ్యంగా మహిళల్లో సామాజిక చైతన్యం తీసుకొచ్చేందుకు, అక్షరాస్యత పెంపొందించేందుకు నిర్ణయించిన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

సమాజంలో మార్పు, టెక్నాలజీ పేరుతో.. నాగరికత అనే ముసుగులో సంస్కారం కోల్పోతున్నామని అది మంచి పరిణామం కాదని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. చదువుతో పాటు ప్రతి ఒక్కరిలో సంస్కారం పెరగాలని, పెద్దల పట్ల గౌరవం పెరగాలని అప్పుడే నైతిక విజయం సాధించనట్లు అవుతుందని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. గుడ్ గవర్నెన్స్ విధానంలో భాగంగా ఈ రోజు సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా స్థానికంగా సచివాలయాల ద్వారా సేవలం దిస్తున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు స్పందన పోర్టల్ ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నామని, నిర్ణీత కాలంలో సంతృప్తికర పరిష్కారాలను చూపుతున్నామని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో తెలుసుకున్న అంశాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అర్థమయ్యే విధంగా వ్యావహారిక భాషలో చెప్పాలని సచివాలయ సిబ్బందిని ఉద్దేశించి కలెక్టర్ అన్నారు.

కార్యక్రమంలో భాగంగా గుడ్ గవర్నెన్స్ లో భాగంగా జిల్లాలో అమలు చేస్తున్న విధానాల గురించి సీపీవో బాలాజీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. దీనిలో భాగంగా సఖి గ్రూపులు, చిట్టిగురువుల కార్యక్రమంపై రూపొందించిన డాక్యుమెంటరీలు ప్రదర్శించారు.

ఈ సందర్భంగా చిట్టిగురువులు, సఖి గ్రూపుల ద్వా రా అందిన సేవల గురించి, చేపట్టిన కార్యకలాపాల గురించి సచివాలయ సిబ్బంది, అంగన్ వాడీ సిబ్బంది వారి అభిప్రాయాలను వెల్లడించారు. వారు ఎదుర్కొన్న సమస్యలు, పరిష్కరించిన విధానం గురించి తెలిపారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, వినియోగదారుల కమిషన్ జిల్లా ప్రెసిడెంట్ ఆర్. నాగసుందర్, సీపీవో బాలాజీ, సివిల్ సప్లై డీఎం మీనాకుమారి, డీఎస్వో మధుసూధనరావు, సచివాలయాల జిల్లా కో-ఆర్డినేటర్ అశోక్ ఇతర విభాగాల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రిలో చిన్నారులకు అరుదైన చికిత్సలు

**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ (ఆర్వోపి) ముందుగానే పుట్టిన, బరువు తక్కువగా ఉన్న, లేదా నియోనేటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఐసీయూ)లో ఉన్న శిశువులను ప్రభావితం చేసే కళ్లకు సంబంధించిన అంధత్వ వ్యాధి. ఇంతకుమునుపు భారతదేశంలో ప్రత్యేక నవజాత శిశువుల సంరక్షణా యూనిట్ల లేమి కారణంగా ఆర్వోపి వ్యాధి తక్కువ ప్రబలంగా ఉండేది. గత రెండు దశాబ్దాలుగా నవజాత శిశువుల మరణాలను తగ్గించడానికి ఆరోగ్య మంత్రిత్వ శాఖలు చేస్తున్న కృషివలన ప్రీటర్మ్ శిశువుల మనుగడ మెరుగయింది. కానీ, ఇది ఎక్కువ సంఖ్యలో శిశువులు ఆర్వోపివలన అంధులవగలగడానికి దారితీసింది.

ఆర్వోపి వ్యాధిలో సుగుణం ఏమిటంటే పిల్లలు ఈ వ్యాధితో జన్మించరు. దీనిని నివారించవచ్చు. శిశువులు పుట్టినప్పుడు ఆరోగ్యంగా ఉంటారు. పుట్టిన తరువాతి 2-3 వారాలలో ఆర్వోపి వస్తుంది. అంటే, ఒక శిక్షితుడైన ఆర్వోపి డాక్టర్ (కంటి వైద్యులు) శిశువుకి ఆర్వోపి ఉన్నదని నిర్ధారణ చేసి, అవసరమైన చికిత్స మొదలుపెట్టడానికి ఒక అవకాశం (మొదటి 20-30 రోజులు) ఉంటుంది. అందుకే ఈ నినాదం"తీస్ దిన్ రోష్ని కె / ముప్పై రోజులలో దృష్టి".

తల్లితండ్రులలో, సంరక్షకులలో, మరియు ఆరోగ్య సంరక్షణ ప్రదాతలలో తక్షణమే ఆర్వోపి గురించిన అవగాహన కల్పించవలసిన అవసరం ఉన్నది. సరైన సమయంలో రోగనిర్ధారణ మరియు చికిత్స జరిగితే, ఆర్వోపివలన వచ్చే పునరుద్ధరించలేని దృష్టి హానిని మనం నివారించగలుగుతాము మరియు ఈ పిల్లలకు మరియు వారి కుటుంబాలకు ఒక మెరుగైన నాణ్యమైన జీవితాన్ని కొనసాగించగల అవకాశాన్ని అందించగలుగుతాము.

"భారతదేశం ప్రస్తుతం ఒక రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ (ఆర్వోపి) మహమ్మారిని ఎదుర్కొంటున్నది. ప్రీటర్మ్ శిశువులు లేదా పుట్టినప్పుడు 2.0 కిలోలకన్నా తక్కువ బరువుతో పుట్టిన శిశువులలో పునరుద్ధరించలేని దృష్టి హానికి ఆర్వోపి ప్రధాన కారణం. భారతదేశంలో ఎన్ఐసియూలోని పిల్లలలో దాదాపు 30% ఆర్వోపిచే ప్రభావితులవవచ్చు. పుట్టిన 30 రోజులలోపు ఒక కంటి నిపుణుడిని సంప్రదించకపోతే అందులో దాదాపు 10% అంధులు కావచ్చు.

విశాఖపట్నంలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణంలో రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ నిర్వహణకు సమగ్ర మరియు సంపూర్ణ సంరక్షణ అందజేస్తున్న, అనుభవజ్ఞులైన మరియు ప్రత్యేక డాక్టర్ల బృందంచే నిర్వహించబడుతున్న ఒక అత్యాధునిక రెటీనా సౌకర్యం ఉన్నది. ఈ బృందం నగరంలోని పిల్లల ఆసుపత్రులు మరియు ఎన్ఐసియూలతో నవజాత శిశువులకు ఆర్వోపి పరీక్షలు నిర్వహించడంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారుకూడా.



ఇప్పటివరకూ ఎల్విపిఇఐ విశాఖపట్నం ప్రాంగణంలో 7250 శిశువులను ఆర్వోపికై పరీక్షించారు. ఇందులో దాదాపు 1300 శిశువులలో ఆర్వోపి ఉన్నదని నిర్ధారించి, అవసరమైన చికిత్స అందించారు. నగరంలోని ఎన్ఐసియూలలో ఇప్పటివరకూ 750కు పైగా శిశువులకు పరీక్షలు చేసారు. అందులో 450 శిశువులకు ఆర్వోపి ఉన్నదని గుర్తించారు మరియు చికిత్స చేసారు.

**శిశువులందరికీ ఆర్వోపికొరకు రెటీనా సంబంధిత పరీక్ష అవసరమా?**

పుట్టినప్పుడు 2 కిలోలకన్నా తక్కువ బరువు ఉన్న లేదా గర్భధారణ 34 వారాలలోపు జన్మించిన శిశువులకు ఆర్వోపి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. పుట్టిన తరువాత సమస్యలున్న (ఆక్సిజన్ లేకపోవడం / ఇన్ఫెక్షన్ / రక్తం మార్పిడి / శ్వాససమస్యలు మొదలైనవి) ఇతర ప్రీటర్మ్ శిశువులకుకూడా ఆర్వోపి వచ్చే అవకాశం ఉన్నది.



**ఇది ఎందుకు వస్తుంది?**

అపరిణత శిశువులో ముందుగా పుట్టడం కారణంగా కంటిలోపలి భాగం (రెటీనా) పూర్తిగా అభివృద్ధి చెందదు. అటువంటి రెటీనాలో అసాధారణ రక్తనాళాలు పెరగవచ్చు. ఇది కంటిలో రక్తస్రావాన్ని కలిగించవచ్చు మరియు రెటీనా వేర్పడటానికి పురోగమించవచ్చు. దీనినే రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ అంటారు. ఫలితం పునరుద్ధరించలేని దృష్టిమాంద్యం లేదా అంధత్వం.

ఆర్వోపికి చికిత్స ఏమిటి?

ఆర్వోపికి లేజర్ కిరణాలు లేదా యాంటీ-విఈజిఎఫ్ ఇంజెక్షన్లతో (ఆర్వోపి స్థాయిపై ఆధారపడి) చికిత్స చేస్తారు. చికిత్స అసాధారణ రక్తనాళాల పెరుగుదలను అరికట్టడంలో సహాయపడుతుంది, తద్వారా దృష్టిహానిని నివారిస్తుంది. తీవ్రమైన ఆర్వోపికి విట్రియోరెటినల్ శస్త్రచికిత్స మరియు పునరావాసం మాత్రమే ఎంపికలు.




# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల 26ఉదయం 8 గంటల నుంచి స్థానిక 82 వ వార్డు పరిధిలోని విజయరామరాజు పేట, శ్రీరామ్ నగర్ సచివాలయ పరిధిలో మంత్రి గుడివాడ అమర్నాథ్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, 82వ వార్డు కార్పొరేషన్ మందపాటి సునీత తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 1,2, 3 సచివాలయాల పరిధిలోని అధికారులు, సిబ్బంది సమావేశంలో వారు మాట్లాడారు. గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం అనంతరం మంత్రి అమర్నాథ్ చేతుల మీదుగా సుమారు కోటి రూపాయలు తో రహదారులు, కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. 3 వ సచివాలయాన్ని సందర్శించనున్నారని చెప్పారు. గాంధీనగరం లో లయన్స్ క్లబ్ హాలు పక్కన నూతన పార్కును ప్రారంభిస్తారని వారు వివరించారు. జోనల్ కమిషనర్ కే. కనక మహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏ ఈ సుమిత్ర, సీఈవో కమల, కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్నూరు శ్రీను, కొండూరు రవీంద్ర, ఆడారి శ్రీను, పలకా వాసు, దాడి వాసు, సింగంపల్లి నాగరాజు, కోన ఉమ, ఏం కొండలరావు, ఈశ్వరరావు, పిల్లా నరసింహారాజు, పేలూరు కళ్యాణ్, డొంక సత్తిబాబు తదితరుకు పాల్గొన్నారు

# పివి గొప్ప దార్శనికుడు

## ఘనంగా 18 వ వర్ధంతి వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని వివేకానంద స్వచ్ఛంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్ అన్నారు.

శుక్రవారం ఇక్కడ పివి నరసింహా రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇక్కడ వివేకానంద అనాధ, వృద్ధుల ఆశ్రమంలో జరిగిన పివి 18వ వర్ధంతి వేడుకల్లో జహీర్ పాల్గొని మాట్లాడారు. పివీ హయంలో ఎన్నో సంస్కరణలు అమలు చేసారని ఆ ఘనత ఆయనకే సొంతం అన్నారు.

ప్రధానంగా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడముతో పాటు ప్రజలకు మేలు చేసే ఎన్నో మంచి నిర్ణయాలు తీసుకున్నారన్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు జాతీయ జర్నలిస్టుల సంఘము కార్యదర్శి గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ పీవీ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వర్ధంతి, జయంతి వేడుకలు క్రమం తప్పకుండా నిర్వహించడం అభినందనీయం అన్నారు.

భవిష్యత్తులో పీవీ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా ట్రస్ట్ ఏర్పాటు చేయాలని సంకల్పించడం హర్ష నీయమన్నారు.

ఈ సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత పివి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పేదలకు అన్నదానం, వస్త్ర దానం కార్యక్రమాలు చేపట్టారు.

పీవీ నరసింహారావు గారు 18.వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అర్బన్ అధ్యక్షుడు పి . నారాయన్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల వర్గాల అభ్యున్నతికి పి వి యెనలేని కృషి చేశారని కొనియాడారు. కార్య క్రమంలో కమల్ బేడ్, డాక్టర్ నండూరి రామకృష్ణ కె .వి శర్మ పి .రవిశంకర్ రాఘవేంద్ర మిశ్రా ,సూర్య ప్రకాష్ సూరాడఅప్పారావు పాల్గొన్నారు

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.